# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 05-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:113 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### నౌకాదళ చరిత్రలో నారీశక్తి..

భారత నౌకాదళ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం లిఖితమైంది. సబ్ లెఫ్టినెంట్ ఆస్థా పూనియా, నేవీ ఫైటర్ పైలట్ గా శిక్షణ పొందిన మొట్టమొదటి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. లింగ సమానత్వం దిశగా నౌకాదళం వేసిన ఈ కీలక అడుగు, భవిష్యత్తులో మరింత మంది మహిళలు సాయుధ దళాల్లో ఉన్నత బాధ్యతలు చేపట్టేందుకు స్ఫూర్తినివ్వనుంది.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



02

## దేశాభివృద్ధిలో భారతీయుల
# పాత్ర ఎంతో కీలకం

### గడ్డను వీడినా... ఆత్మను వీడలేదు: ప్రధాని నరేంద్ర మోదీ

- ట్రినిడాడ్‌లో భారత సంతతి ప్రస్థానం ధైర్య సాహసాలతో కూడుకున్నదని వ్యాఖ్య
- ప్రధాని కమలా ప్రసాద్ సహా పలువురు ప్రముఖులను గుర్తు చేసుకున్న వైనం
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ప్రధాని పర్యటన
- పూర్వీకుల జీవిత ప్రస్థానం ధైర్య సాహసాలతో కూడుకున్నది
- వారు కేవలం వలసదారులు కాదని, శాశ్వతమైన భారత నాగరికతకు రాయబారులు

జూలై04,(నిజం చెపుతాం) ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. వారి పూర్వీకుల జీవిత ప్రస్థానం ధైర్య సాహసాలతో కూడుకున్నదని, వారు ఎదుర్కొన్న కష్టాలు ఎవరినైనా కుంగదీసేవని అన్నారు. అయినా వాటన్నింటినీ ఆశతో, పట్టుదలతో ఎదుర్కొన్నారని కొనియాడారు. "మీ పూర్వీకులు గంగ, యమునలను విడిచిపెట్టినా, తమ హృదయాల్లో రామాయణాన్ని మోసుకొచ్చారు. పుట్టిన గడ్డను వదిలినా, తమ ఆత్మను వదులుకోలేదు" అని మోదీ భావోద్వేగంగా అన్నారు.వారు కేవలం వలసదారులు కాదని, శాశ్వతమైన భారత నాగరికతకు రాయబారులుగా నిలిచారని ప్రధాని ప్రశంసించారు. ట్రినిడాడ్ సాంస్కృతిక, ఆర్థిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి భారత సంతతి చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఈ దేశ తొలి మహిళా ప్రధానిగా కమలా ప్రసాద్-బిస్సెసార్, అధ్యక్షురాలిగా క్రిస్టీన్ కార్లా కంగాలూ, రైతుబిడ్డ నుంచి ప్రధానిగా ఎదిగిన బసదేవ్ పాండే వంటి ఎందరో ప్రముఖులను ఆయన గుర్తు చేసుకున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన
# సీఎం రేవంత్ రెడ్డి, మల్లికార్జున ఖర్గే

- రోశయ్య రాజకీయ జీవితాన్ని, ప్రజాసేవను స్మరించుకున్నారు
- రోశయ్య విధేయత, అహంకార శూన్యత, ప్రజల పట్ల నిబద్ధత ఈ తరానికి ఆదర్శం
- రోశయ్యను యువ రాజకీయ నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి
- రోశయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ మరువలేనిది
- రాజకీయాల్లో సున్నితమైన మార్గాన్ని అనుసరించి అందరితో మమేకమైన గొప్ప నేత
- మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతగా గుర్తింపు





02

హైదరాబాద్,జూలై04,(నిజం చెపుతాం) మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని లక్షీకాపూల్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.అలానే ఆ విగ్రహానికి పూలమాల వేసి గౌరవనివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

- రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ
- 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా
- ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



02



## మళ్లీ 90 సీట్లతో
# మాదే అధికారం

- గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- రాష్ట్రంలో మళ్లీ 90 సీట్లతో అధికారంలోకి వస్తామని ధీమా
- సామాజిక న్యాయానికి కట్టుబడి పదవుల పంపిణీ జరిగిందని వెల్లడి
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' సభ
- సభకు హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్,జూలై04,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మళ్లీ 90 స్థానాల్లో గెలిచి అధికారం నిలబెట్టుకోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, దాంతోనే ప్రజల మద్దతు తమకు లభిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని చెప్పడానికి పదవుల పంపణీనే నిదర్శనమని అన్నారు. అగ్రవర్ణ నేతకు ముఖ్యమంత్రి పదవి, బీసీ వర్గానికి చెందిన తనకు పీసీసీ అధ్యక్ష పదవి, నలుగురు దళితులకు మంత్రివర్గంలో స్థానం, మరో దళిత నేతకు స్పీకర్ పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని ఆయన వివరించారు.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా
# ఆయుధాలు విఫలం

- పాక్ వద్ద ఉన్న 81 శాతం ఆయుధాలు చైనావేనని ఆర్మీ వెల్లడి
- పాక్-చైనా బంధంపై భారత సైన్యం కీలక వ్యాఖ్యలు.. బహిర్గతమైన రహస్యాలు
- పాకిస్థాన్‌కు చైనా పూర్తిస్థాయి అండ.. భారత వ్యూహాలు లీక్!
- పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా: భారత సైన్యం
- పాకిస్థాన్‌కు చైనాతో పాటు టర్కీ నుంచి కూడా మద్దతు లభిస్తోంది

02







02

## 13 రాజకీయ పార్టీలకు రాష్ట్ర ఎన్నికల సంఘం
# నోటీసులు

- రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్..
- గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం
- గత ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం
- గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ల ద్వారా పార్టీలకు షోకాజ్ నోటీసులు జారీ
- ఈ నెల 10 లోపు నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచన

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి
# బలంగా తీసుకెళ్లాలి

### - తెలంగాణలో రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం

- అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉంది... శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయన్న రేవంత్
- 2029 ఎన్నికల నాటికి కొత్త నాయకత్వం సిద్ధం కావాలని వ్యాఖ్య
- తెలంగాణలో రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



02

### దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది

హైదరాబాద్,జూలై04,(నిజం చెపుతాం)
తెలంగాణలో రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు వంటి కీలక మార్పులు రాబోతున్నాయని, వాటికి అనుగుణంగా కొత్త నాయకత్వం ఎదగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో జమిలి ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రాజకీయాలను ప్రభావితం చేయనున్నాయని తెలిపారు. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకుని 2029 ఎన్నికల నాటికి నూతన నాయకత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు.

# శే,,రోశయ్య జయంతి వేడుకలు...



డిండి జులై 04 నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కీ, శే సులు కొనిజెటి రోషయ్య గారి జయంతి కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయము లో మండలపరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. పి వెంకన్న ఆధ్వర్యంలో రోషయ్య గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడము జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమం అధికారి జయరాజు ,మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, వివేక్ కుమార్,చంద్రశేఖర్,జంగయ్య ,శివాజీ ,అజయ్,సురేష్ , రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో భారతీయుల పాత్ర ఎంతో కీలకమన్న మోదీ

వారు కేవలం వలసదారులు కాదని, శాశ్వతమైన భారత నాగరికతకు రాయబారులుగా నిలిచారని ప్రధాని ప్రశంసించారు. ట్రినిడాడ్ సాంస్కృతిక, ఆర్థిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి భారత సంతతి చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఈ దేశ తొలి మహిళా ప్రధానిగా కమలా ప్రసాద్-బిస్సెసార్, అధ్యక్షురాలిగా క్రిస్టీన్ కార్లా కంగాలూ, రైతుబిడ్డ నుంచి ప్రధానిగా ఎదిగిన బసదేవ్ పాండే వంటి ఎందరో ప్రముఖులను ఆయన గుర్తు చేసుకున్నారు. "గిర్మిటియాల వారసులుగా ఉన్న మీరు ఇప్పుడు మీ విజయాలు, సేవలతో గుర్తింపు పొందారు. బహుశా ఇక్కడి 'డబుల్స్', 'దాల్ పూరీ'లోనే ఏదో మ్యాజిక్ ఉందేమో, ఎందుకంటే మీరు ఈ దేశ విజయాన్ని రెట్టింపు చేశారు" అని మోదీ చమత్కరించారు.భారత్, ట్రినిడాడ్ మధ్య బంధం తరాలు, భౌగోళిక సరిహద్దులకు అతీతమైనదని మోదీ అన్నారు. ఇక్కడి వీధులకు బెనారస్, పాట్నా, కోల్‌కతా వంటి భారత నగరాల పేర్లు ఉండటం, నవరాత్రి, మహాశివరాత్రి వంటి పండుగలను ఉత్సాహంగా జరుపుకోవడం ఈ బంధానికి నిదర్శనమని చెప్పారు. ఒకప్పుడు లారా ఆటను ఆస్వాదించామని, ఇప్పుడు సునీల్ నరైన్, నికోలస్ పూరన్ మన యువతలో అదే ఉత్సాహాన్ని నింపుతున్నారని క్రికెట్ బంధాన్ని గుర్తుచేశారు.అంతకుముందు పోర్ట్ ఆఫ్ స్పెయిన్ విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. ట్రినిడాడ్ ప్రధాని కమలా ప్రసాద్-బిస్సెసార్, కేబినెట్ మంత్రులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు,అమరజీవి దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో భూ పోరాటాలను కొనసాగిద్దాం

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు



చౌటుప్పల్,జులై 4 (నిజం చెపుతాం):భూమికోసం,భుక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా రైతుకూలీలను, పేదలను ఏకం చేసి దున్నేవారికి భూమి కావాలని సాయుధ పోరాటం నడిపి పోరాటంలో తొలి అమరుడు అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి స్ఫూర్తితో మరో మారు భూ పోరాటాలను కొనసాగిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో "భూ సదస్సు"రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు అధ్యక్షతన జరగగా సదస్సుకు ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ అనేక మందికి ఉండడానికి ఇల్లు, దున్నుకొని జీవించడానికి భూమిలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టిచాకిరి వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి కావాలని పోరాటాలు నడిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచితే నాటి భూస్వాములే నేడు పెట్టుబడుదారులుగా మారి వందలాది ఎకరాలను పరిశ్రమల పేరుతో,సెజ్ ల పేరుతో,ఫామ్ హౌజ్ ల పేరుతో కాజేస్తున్నారని విమర్శించారు.పేదలు గత 70,80 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ ఉంటే పాలకులు మాత్రం వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాచకొండ,మిగతా ప్రాంతాలలో వందలాది ఎకరాలు పేదలు సాగు చేసుకున్నారని వివిధ కారణాల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం వారందరికీ నూతన పాస్ బుక్కులు ఆపి వారి హక్కులను కాలరాచారని అన్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లాలో ఆరు మండలాలలో నాలుగు మున్సిపల్ పట్టణాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం,సింగరాయ చెరువు,తూప్రాన్ పేట,చిన్న కొండూరు,ధర్మోజి గూడెం,పీపల్ పాడు, దేవాలమ్మ నాగారం,లింగోటం,లక్కారం తోపాటు వివిధ గ్రామాలలో ఉన్న భూ సమస్యను వెంటనే పరిష్కరించి పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని,లేకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా,వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు,యాట బాలరాజు,పొట్ట వెంకటయ్య, జంగం అంజయ్య తోపాటు సాగుదారులు టి.మల్లేష్, యాట వెంకటేష్,గోపాల్, కిష్టయ్య,సైదులు,శంకరయ్య, యాదయ్య,శ్రీకాంత్, వెంకటేశం,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్రెడ్డి, మల్లికార్జున ఖర్గే

జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని లక్డీకాపూల్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలానే ఆ విగ్రహానికి పూలమాల వేసి గౌరవనివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇంకా మాజీ సీఎంకు చెందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అందరూ కలిసి రోశయ్య రాజకీయ జీవితాన్ని, ప్రజాసేవను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ రోశయ్య విధేయత, అహంకార శూన్యత, ప్రజల పట్ల నిబద్ధత ఈ తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆయన వంటి నేతలను యువ రాజకీయ నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ... రోశయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ మరువలేనిది అని కొనియాడారు. రాజకీయాల్లో సున్నితమైన మార్గాన్ని అనుసరించి అందరితో మమేకమైన గొప్ప నేత అని గుర్తుచేశారు. రాజకీయ ప్రస్థానం.మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక మంత్రిగా, సభాపతిగా, ముఖ్యమంత్రిగా సహా పలు పదవుల్లో పని చేశారు.ముఖ్యంగా ఆర్థిక మంత్రి పేరిదాలో 15 పైగా బడ్జెట్లు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది.

# ఆరు గ్యారెంటీల అమలులో విఫలం...

కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్వి నాయకులు ముందస్తు అరెస్ట్




డిండి జులై 04 నిజంచెపుతాం : భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగము తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు శుక్రవారం నిరుద్యోగులు చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలి. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసినా రేవంత్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు.ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని చెప్పిండో తక్షణమే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు నిర్బంధపాలన కొనసాగిస్తున్నాడు అని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గ్యారెంటీలను తప్పక నెరవేర్చాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుర్రం సురేష్, బుషిపాక సాయి తదితరులు ఉన్నారు

# పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా: భారత సైన్యం

పాకిస్థాన్‌ను చైనా తమ ఆయుధాలను పరీక్షించేందుకు ఒక ప్రయోగశాలగా మార్చుకుందని, అయితే కీలక సమయాల్లో ఆ ఆయుధాలు విఫలమవుతున్నాయని భారత సైన్యం సంచలన విషయాలు వెల్లడించింది. పాక్‌కు చెందిన 81 శాతం సైనిక సంపత్తి డ్రాగన్ దేశం సరఫరా చేసిందేనని స్పష్టం చేసింది. ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ ఇటీవల జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."మనకు వాస్తవంగా ముగ్గురు శత్రువులు. అందులో పాకిస్థాన్ మొదటిది. దానికి చైనా నుంచి అన్ని విధాలా సహాయం అందుతోంది. పాక్ వద్ద ఉన్న 81 శాతం సైనిక హార్డ్‌వేర్ చైనా నుంచి వచ్చిందే. తమ సైనిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకునేందుకు పాక్‌ను చైనా ఒక ల్యాబ్‌లా వాడుకుంటోంది" అని ఆయన అన్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పుడు, డీజీఎంఓ స్థాయి చర్చల సమయంలో భారత సైనిక వ్యూహాలకు సంబంధించిన సమాచారాన్ని బీజింగ్ ఎప్పటికప్పుడు ఇస్లామాబాద్‌కు చేరవేసిందని సింగ్ తెలిపారు. పాకిస్థాన్‌కు చైనాతో పాటు టర్కీ నుంచి కూడా మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత క్షిపణులను అడ్డుకోవడంలో పాక్ వద్ద ఉన్న చైనా తయారీ హెచ్‌క్యూ-9, ఎల్‌వై-80 రక్షణ వ్యవస్థలు పూర్తిగా విఫలమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం, 2020-2024 మధ్య చైనా ఆయుధ ఎగుమతుల్లో 63 శాతం ఒక్క పాకిస్థాన్‌కే చేరాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా-పాక్ సైనిక బంధంపై భారత సైన్యం నిశితంగా దృష్టి సారించింది.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

### -బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్,కురుమ సంఘం అధ్యక్షుడు సుధాకర్



రాజపేట,జులై 4(నిజంచెపుతాం)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి ని పురస్కరించుకొని మండల కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్ ఆధ్వర్యంలో రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమ%శీ%లో అఖిలపక్ష నేతలు పాల్గొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. తెలంగాణ సమాజం ఆ మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ కేంద్రంగా దొడ్డి కొమరయ్య స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నెమిల మహేందర్ గౌడ్, బాల్ రెడ్డి, కురుమ సంఘం నేతలు కాకల్ల శ్రీకాంత్ ,పోసుగొండ బాబు, వివిధ కులసంగల నేతలు ప్రజాసంఘాల నేతలు పల్గొనన్నారు.

# రాష్ట్రంలో 13 పార్టీలకు ఈసీ షాక్.. గుర్తింపు రద్దుకు రంగం సిద్ధం

తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది. రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించింది.

# స్వామివారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి



యాదగిరిగుట్ట,జులై 4(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి అధికారులు, అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికారు, అనంతరం ప్రధానాలయంలో స్వామి అమ్మవారు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా,ఈవో ఎస్. వెంకట్రావ్ స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో జమిలి ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రాజకీయాలను ప్రభావితం చేయనున్నాయని తెలిపారు. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకుని 2029 ఎన్నికల నాటికి నూతన నాయకత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు.యువ నాయకులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కష్టపడాలని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. పార్టీ పదవులను తేలిగ్గా తీసుకోవద్దని, వాటితోనే రాజకీయంగా గుర్తింపు, గౌరవం లభిస్తాయని, భవిష్యత్తు ఎదుగుదలకు అవి పునాది వేస్తాయని స్పష్టం చేశారు.తమ ప్రభుత్వం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎన్నో విజయాలు సాధించిందని, దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జనగణనలో కుల గణనను చేర్చేలా చేయడంలో విజయం సాధించామని గుర్తుచేశారు. పార్టీ శ్రేణులంతా మల్లికార్జున ఖర్గేను స్ఫూర్తిగా తీసుకుని, సమష్టిగా పనిచేసి రెండోసారి కూడా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య

**- ఘనంగా నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు**

పాలక వీడు జూలై 4 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య అని ఆయనకు ఘన నివాళు లర్పిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సభను సూర్యాపేట జిల్లా పాలకవీడులో నిర్వహించిన సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ లో బడుగు బలహీన వర్గాల పాలిట అత్యంత క్రూరంగా ప్రవర్తించిన జమిందార్లు దేశ్ ముఖ్ ల పై సాయుధ పోరాటానికి పిలుపునివ్వటంలో దొడ్డి కొమరయ్య ఆత్మబలిదానం శ్రీకారం చుట్టిందని ఆయన చేసిన అసమాన త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయ్యిందని ఈనాడు మనమందరం భారతీయుల అని చెప్పుకోవడానికి ముందుగా దొడ్డి కొమరయ్యఆత్మబలిదానమే కారణం అని ఆయన గుర్తు చేశారు. ఐదువేల మృత వీరుల రక్తంతో పునీతమైన ఎర్రజెండా నేటికీ దేశవ్యాప్తంగా మన గలుగుతున్నది అని, అధికార ఉన్న లేకపోయినా



ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాల ను నిర్మిస్తూ... పేద మధ్య తరగతి ప్రజల సమస్య కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా అని ఆయన అన్నారు నేడు మతోన్మాద శక్తులు దేశాల్ని విచ్ఛిన్నం కోసం చేస్తున్న ప్రయత్నాలు తిప్పి కొట్టడమే కొమరయ్యకి ఇచ్చే నివాళి అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కొమ్రరాజు వెంకట్, యువజన నాయకులు పలికే భరత్ చందమళ్ళ నవీన్ మేకల అనంత రాములు బానోతు అశోక్ వెంకటయ్య పాల్గొన్నారు

# జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె ను విజయవంతం చేయండి..

**- కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి**

నాగారం జులై 04.నిజం చెపుతాంనాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని,వీరికి ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్నారు. 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం 26.000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పనున్నారని, దీనితో కార్మికులు సంక్షేమ పథకాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు పొందటానికి ప్రభుత్వం



అనేక కొర్రీలు పెడుతుందని, ఇది కార్మిక వర్గానికి తీవ్రనష్టకరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మిక సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు, కార్మికులు మల్లయ్య, శ్రీరాములు, నగేష్, వీరన్న, శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 4 (నిజం చెపుతాం) మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం వెస్లీ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. నాచారం డివిజన్ లో వెస్లీ హై స్కూల్ నందు మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %డ% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాడ్జీలను ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని





విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "ఖర్గే" సభకు తరలిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు





**- పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలింపు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 4 (నిజం చెపుతాం) జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో జరిగే బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులను సభకు తరలించారు. ఈ సందర్భంగా వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారు. జాతీయ అధ్యక్షులు తొలిసారిగా ఖర్గే రాష్ట్రానికి వచ్చినట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.



# ఘనంగా దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు

**- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య**

**-సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 4 (నిజం చెపుతాం) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ చౌరస్తాలో మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షతన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు జరిగిన కార్యక్రమానికి రచ్చ కిషన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగినది. ఈ సందర్భంగా రచ్చ కిషన్ బాపిరాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడై స్ఫూర్తినిచ్చిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని తెలిపారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని, తెలంగాణలో భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, జి నాగరాజు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బి కే యం యు మండల కార్యదర్శి %డ% అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారు నర్సమ్మ, భారతి, మణెమ్మ, మేకల లక్ష్మి, సత్తమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 04(నిజం చెపుతాం)**

నారాయణఖేడ్ జుకాల్ శివారులోని డబుల్ బెడ్రూం ఇండ్ల దగ్గర శుక్రవారం రోజున తెలంగాణ సాయుధ రైతు పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించినా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ మాజీ సర్పంచ్ రాజు నాయక్, పోచయ్య, సంతోష్ కురుమ, నర్సింలు, మల్లేష్,శ్రీను నాయకులు తదితరులు ఉన్నారు.







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 4 (నిజం చెబుతాం)**

తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా లో గల విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 04(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు 2025 సం"రం జనవరి లో నిర్వహించిన ఆర్ట్ లోయర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు. అందులో ఆసిప్, అనస్, సమీర్, విగ్నేశ్, నంద కిశోర్, చరణ్ వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు, ఆర్ట్ ఉపాధ్యాయులు పి.రమేష్ పాఠశాల సిబ్బంది అభినందించారు.





# బహుజనులందరు ఏకం కావాలి: కల్వకుంట్ల కవిత

**- బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో కవితను కలిసిన జర్నలిస్టులు.**

**- బహుజన రాజ్యం సాధించాలి:**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 4 (నిజం చెపుతా%శీ%)తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయాలని పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కవితను కలిసి జర్నలిస్టు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బహుజన రాజ్యం రావాలని, బహుజనులందరూ ఏకం కావాలని, జూలై 17 తేదీన జరిగే రైలు రోకో కార్యక్రమాన్ని బహుజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా బహుజన జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటివరకు జర్నలిస్టులకు న్యాయం జరిగిన దాఖలు లేవని, జర్నలిస్టుల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళల కృషి చేస్తానని బహుజన జర్నలిస్టుల ఫోరమ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ



ఏకం కావాలని, జర్నలిస్టుల సమస్యల పై అందరం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన జర్నలిస్ట్ ఫారమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్ సుందర్, జర్నలిస్టులు ఓంకార్ సంతోష్ రాజ్, కందుకూరి ప్రశాంత్, వేణుగోపాల్ గౌడ్, ప్రభాకర్ బత్తుల, కార్తీక్, పోలగోని రాజేష్ గౌడ్, బాలకృష్ణ, సద్దాం, ప్రసాద్, సుభాష్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 04(నిజం చెపుతాం)టీఎస్ యుటిఎఫ్ సభ్యత నమోదు క్యాంపెయిన్ లో భాగంగా శుక్రవారం రోజు సిర్గాపూర్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించనైనది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ గారి చేత ప్రారంభించడమైనది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం2020 విద్యను, ప్రైవేటీకరణ,కార్పొరేటికరణ, కాషాయీకరణ చేసే విధంగా ఉ ందని,పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని వారు కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యానీ ప్రవేశపెట్టాలని, ఉ ద్యోగులకు పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఎ లను విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సిర్గాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు విష్ణు, నాగయ్య, గురునాథ్,విట్టల్, ప్రమోద,మండల నాయకులు రాజు బసవరాజ్, మల్లేశం, సచిన్, ప్రవీణ్ జగదేవి, స్వరూప రాణి ,నందిని తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రతినిధి జూలై 04 (నిజం చెపుతాం ) – కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ సునీల్ మాట్లాడుతూ...చాలా మంది యువత చిన్న వయసులో డ్రగ్స్, గంజాయి, కల్తీ కల్లు కు బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బాల సదనాన్ని సందర్శించిన కలెక్టర్...

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 04 ( నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల బాల సదనాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. సదనంలో మొత్తం ఎంత మంది చిన్నారులు ఉన్నారని అక్కడి సిబ్బందిని ఆమె అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల స్టడీ అవర్ ను పర్యవేక్షించారు. ఎవరెవరు ఏ ఏ తరగతిలో చదువు తున్నారని చిన్నారులను అడిగి, వారి బోధనా పటిమను పరిశీలించారు. ఓ చిన్నారి వేసిన యోగాసనాలను ఆమె అభినందించారు. అందరూ బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే సదనం లోని వంట గదిని పరిశీలించిన కలెక్టర్ మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల సంరక్షణ లో నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దన్నారు. సదనం లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 04 ( నిజం చెపుతాం)రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం, భరోసా కలుగుతాయని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్ వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ కు వెళ్లి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అర్బన్ హెల్త్ సెంటర్ కు రోజుకు ఎంతమంది ఓపి (అవుట్ పేషంట్స్,), ఐ పి (ఇన్ పేషంట్స్) వస్తుంటారని అక్కడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు నగరిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను, మందుల పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సెంటర్ కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ధూల్ పేటలో గల అంగన్వాడి కేంద్రానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన తీరును పరిశీలించారు. కేంద్రంలో మొత్తం ఎంతమంది చిన్నారులు ఉన్నారని అడిగి, చిన్నారుల ఎత్తు, బరువు ను చూశారు. కేంద్రానికి వచ్చిన ఆట పరికరాలు, బోధనా పరికరాలతో పాటు బియ్యాన్ని,కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.దూల్ పేట లోని ఓ అద్దె భవనంలో కొనసాగుతున్న హాజీఖాన్ పేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య( 25 మంది) ను బట్టి హాజీఖాన్ పేటలోని ఆ ఉర్దూ పాఠశాలను ధూల్ పేటలోని అద్దె భవనంలో గత కొన్నేళ్ళ నుంచి కొనసాగిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఆ భవనం కూలిపోయే స్థితికి చేరింది. బుధవారం ఆ ఉర్దూ పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, వెంటనే ఆ ఉర్దూ పాఠశాలను కూరగాయల మార్కెట్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలలోకి మార్చాలని ఎంఈఓ బాలాజీని ఆదేశించారు.

# "ఖర్గే" సభకు తరలిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు



**- పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలింపు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూలై 4 (నిజం చెపుతాం) జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో జరిగే బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులను సభకు తరలించారు. ఈ సందర్భంగా వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆత్మీయ సమ్మేళనంలో కలవనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారు. జాతీయ అధ్యక్షులు తొలిసారిగా ఖర్గే రాష్ట్రానికి వచ్చినట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

# మండల, గ్రామ అధ్యక్షుల కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**- కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, జులై 4(నిజం చెపుతం న్యూస్):హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే రాష్ట్రస్థాయి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశానికిరాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిఆదేశానుసారం శుక్రవారంనేరేడుచర్ల పట్టణ, మండలం నుంచి పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నూకల సందీప్ రెడ్డిఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాజీ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి చిల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్రమణారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీను సైదిరెడ్డిమధుసూదన్ రెడ్డి చెరువు సంఘం చైర్మన్ వీరయ్య మాజీ కౌన్సిలర్ నాగయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు భాదర్సేవా సెల్ అధ్యక్షులు పాండు నాయక్ మండల పట్టణ గ్రామకాంగ్రెస్ పార్టీనాయకులుకార్యకర్తలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అనుబంధ సంఘాల నాయకులు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు తరలి వెళ్ళటం జరిగింది.

# ఉప్పల్ నుండి ఖర్గే సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

ఉప్పల్/ జూలై 4/ మెట్రో 6 న్యూస్ ఉప్పల్ నుండి ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఎల్బీ స్టేడియం లో జరిగిన ఖర్గే సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులు, కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇతర మంత్రులు, టీపీసీసీ సీనియర్ నాయకులు నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ , బొజ్జ రాఘవరెడ్డి , తవిడబోయిన గిరిబాబు, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సుర్వీ మురళి గౌడ్, ఉప్పల్ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ, వినోద్ ముదిరాజ్, ఏఐవైసీ ఎక్స్ కోఆర్డినేటర్, జలీల్ పాషా ఏ బ్లాక్ మైనారిటీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి, గ్రేట్ హైదరాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, బెజ్జం యాదగిరి, రమేష్ గౌడ్, పప్పు గణేష్,నాగేశ్వర్ రెడ్డి , రాజేష్ ,సాయి నిరీష్, ఉమేష్, ఉదుత శివ,వినీత్, ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు మను బ్రహ్మ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మధు, పృ,విష్ణు,వినయ్,శివప్రి,మని, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ మలేరియా వ్యాధుల గురించిఅవగాహన

నేరేడుచర్ల, జులై 4(నిజం చెపుతాం న్యూస్): 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 33 వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 04.07.2025 శుక్రవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 9 వ వార్డులోని నగరాలోళ్ల బజారు యందు డెంగ్యూ %ఆ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండర్స్ లకు సంఘ బంధం గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా %ఆ% లు సర్వే నిర్వహించటం జరిగినది. 09వ వార్డు నగరాలోళ్ల బజారు యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. పట్టణ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లను విజిట్ చేసి సమస్యల గురించి తెలుసుకోవటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘ సభ్యులు, మరియు ప్రజలు హాజరయ్యారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**- మండల%ఆ% పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, జులై 4(నిజం చెపుతాం న్యూస్):దివంగత మాజీ ముఖ్యమంత్రిశయ్యజయంతి సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల మండల,పట్టణ కాంగ్రెస్పార్టీకార్యాలయంలోఘనంగానివాళులర్పించడం జరిగింది .మండలకాంగ్రెస్పార్టీఅధ్యక్షులుకొణతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ రోశయ్యజీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీలోనే పనిచేసే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగ మరియు దేశ చరిత్రలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 సార్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత వారికే దక్కింది ..వారి ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరు కూడా కృషి చేస్తామని చెప్పి తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లోట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ పిఏసిఎస్ చైర్మన్ రమణారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు శ్రీను,మధుసూదన్ రెడ్డి సైదిరెడ్డి మత్స్య సహకార సంఘం చైర్మన్ వీరయ్య మాజీ కౌన్సిలర్ నాగయ్య ఆకారం వెంకటేశ్వర్లు భాదర్ పాండు నాయక్ రామ్ రెడ్డి కోటేశ్వరరావు శ్రీను వెంకట సైదులు పేర్వాల రంగారెడ్డి మేకల వెంకట్ రెడ్డి గోపి మదుకార్ రెడ్డి సోమిరెడ్డి బాల్ రెడ్డి గంట సైదులు వీరబాబు, పగిడి నవీన్, సైదులు మనోజ్ కొండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ..దుకలు



# జాతీయ పోస్టల్ దినోత్సవం పురస్కరించుకొని ఉద్యోగస్తులకుస సన్మానం

**- లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జులై 4(నిజం చెపుతాం న్యూస్):జాతీయ పోస్టల్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో శు క్రవారంలయన్స్క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న పోస్టల్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆంజనేయులు, దాక్ సేవక్ అశ్విని, శివ ,మనీష్,లకుసన్మానం చేశారు. వారు మాట్లాడుతూ పోస్టల్ సిబ్బంది అందించే సేవలుప్రశంసనీయమని, ప్రతి కుటుంబంతో మమేకమై సమాజంలో సేవలందించడంలో వారి పాత్ర అమూల్యమని వారు కొనియాడారు. టెక్నాలజీ యుగంలోనూ ఈ సేవలు తమ విలువను కోల్పోకుండా కొనసాగుతున్నాయని వ్యాఖ్యానించారు. సన్మాన గ్రహీత బ్రాంచి పోస్టుమాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ తపాలా సేవలు గత 150 సంవత్సరాలకు పైగా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని పసిపాప నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి సేవలను అందిస్తున్నామని 160 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కందిబండ శ్రీనివాసరావు,వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



# దాచారం గ్రామప్రభుత్వప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ లుపిణీ.

**- రిటైర్డ్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జులై 4(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల రిటైర్డ్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ,జిల్లా కౌన్సిల్ సభ్యులు జీలకర్ర రామస్వామి ఆర్థిక సహకారంతో శుక్రవారం దాచారంప్రాథమిక పాఠశాలలో ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి శ్రీ సోమ సుందర రెడ్డిరేడుచర్లచేతులమీదుగా ప్రింటెడ్ సూచిరాత కాపీలు పెన్సిల్లు బల్పాలు 3 500 రూపాయల విలువగల వస్తువులనుపిణీ చేయనైనది ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ , ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి పెన్షనర్స్ సభ్యులు బండి బుద్ధారెడ్డి ఉ ప్పుల లక్ష్మారెడ్డి గ్రామ పెద్దలు రంగారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 4 నిజం చెపుతాం)వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు.దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను నేటి తరం భావిప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ఇతర శాఖల ఉద్యోగులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 04 (నిజం చెపుతాం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డా. కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాష్ట్ర రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా రోశయ్య సేవలు నిరూపితమైందని, ఒక నిస్వార్థ సేవాభావంతో కూడిన నాయకుడు. పదవులు కోసం కాక, పరిపాలన కోసం జీవించిన మహనీయుడన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి అసాధారణ నాయకుడిగా ఎదిగిన రోశయ్య, స్వచ్ఛత, పరిపాలనలో నిబద్ధతకు గుర్తుగా నిలిచారన్నారు. ఆయన పాలన అనుభవం, ఆర్థిక మేధస్సు, రాజకీయ నైపుణ్యం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- టి యు సి ఐ.ఏ ఐ టి యు సి. ఐ ఎఫ్ టి యు**

**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 04 (నిజం చెపుతాం)జూలై 9 జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి అని పిలుపునివ్వడం జరిగింది జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తేదీ :4-7-25 శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంశాస్త్రి నగర్,లో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా,టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్ ఎన్ రెడ్డి. ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎం హరిత లు,మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని, కనీస పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేసును రోజుకు 178 రూపాలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది ఈ లేబర్ కోళ్లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ ఫార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయి, కోడ్స్ లుసామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్, స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయి ఇలాంటి కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, ఈ సమస్యల పరిష్కారం కై జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న. జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న.జిల్లా నాయకులు గంగాధర్. తదితరులు పాల్గొన్నారు

# రాజుల తండా గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : ఆడే గజేందర్

నేరడిగొండ జులై,04( నిజం చెపుతాం న్యూస్ టుడే) నేరడిగొండ మండలంలోని రాజుల తండా గ్రామస్తులు క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను ఆడే గజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ప్రతి గ్రామాల్లో వీలైనంత వరకు సీసీ రోడ్లు నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నంటూ,త్వరలో ఒక్కటిగా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి ,యువ నాయకులు యండి సద్దాం , రాజుల తండా గ్రామస్తులు , గ్రామ పెద్దలు నాయకులు సాబ్లే అశోక్, సాబ్లే ప్రకాష్ , ఓంకార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.లి



# ప్రజలను మోసం చేసే వ్యక్తి అరెస్ట్, రిమాండ్

**- అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో పెట్రోలింగ్ సిబ్బంది విచారణ.**

**- దొంగలించిన వాహనంపై పోలీస్ అని రాసుకుని ఉన్న వ్యక్తి.**

**-పోలీసుల విచారణలో మొబైల్ ఫోన్లో పోలీస్ యూనిఫామ్ తో ఉన్న ఫోటో లభ్యం.**

**- గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, నిందితుడి అరెస్టు ,రిమాండ్.**

**-ఇచ్చోడ బండారు రాజు**



గుడిహత్నూర్ జులై 04,(నిజం చెపుతాం న్యూస్ టుడే) గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి అనుమానాస్పందనంగా కనిపించిన ఓ వ్యక్తినీ విచారించగా, ఆ వ్యక్తి నార్నూర్ కు చెందిన నిందితుడు కుడ్మేత నాగారావు(30)అని, అతనిని విచారించగా అతని మొబైల్ ఫోన్లో పోలీస్ యూనిఫామ్ ధరించి ఉన్నటువంటి తన ఫోటోలను ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశాడని నిందితునిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని ,ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు.గురువారం గుడిహతూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిహత్నూరు ఎక్స్ రోడ్ వద్ద నిందితుడు అనుమానస్పదంగా ఉండగా అతనిని అరెస్టు చేసి విచారించగా, విచారణలో నిందితుడు వివరాల ప్రకారం పోలీస్ డ్రెస్ ఉన్నటువంటి యూనిఫాంలో ఉన్న ఫోటోను జేబులో ఉంచుకొని మరియు వాట్సాప్ నందు ఆ ఫోటోలని కనబడే విధంగా ఉంచుకొని ప్రజల వద్ద డబ్బులు వసూలు చేశారని పేర్కొన్నాడని తెలిపారు.నకిలీ పోలీసుగా ప్రవర్తిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇతనిపై కఠిన చర్య తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గుడిగత్నూర్ ఎస్సై మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ తరపున తక్షణ ఆర్థిక సహాయం అందజేత

ఇచ్చోడ జులై 04,(నిజం చెపుతంన్యూస్ టుడే) సొనాల మండల కేంద్రంలోని రాజన్న పల్లె గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే యువకుడికి యాక్సిడెంట్ జరిగి తీవ్ర గాయాలపాలై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించిన యువ నాయకుడు ఈర్ల అభిలాష్. దాంతోపాటు తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ మరియు బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ తరపున ఆర్థిక సహాయాన్ని వారికి అందించడం జరిగింది. భవిష్యత్తులో అందరం ఎల్లవేళలా తోడుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


**- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి**




తలమడుగు జులై 04( నిజం చెపుతాం ప్రతినిధి ): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి కోరారుతలమడుగు మండలంలోని ఉమ్రి లో గల గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా రుచి ఎలా ఉన్నదని విద్యార్థులతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం వంట సామాగ్రి కిచెన్ షెడ్ స్టాకు గదులు,స్టోర్ రూమ్ ఇతర సరుకుల నాణ్యతను వాటి కాలపరిమితిని పరిశీలించారు ఈ రోజు మెనూ ప్రకారం ఏమి తయారు చేశారో వంట సిబ్బందిని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలో ఎలాంటి లోపం లేకుండా పాఠశాల యాజమాన్యం, వంట సిబ్బంది వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వంటశాల ప్రదేశం వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు లేదా ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే వాటిని స్వీకరించవద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

# కామన్ పల్లిలో ఘనంగా పీర్ల ఊరేగింపు !!

జన్నారం , జులై 04 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కామన్ పల్లి లోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్లతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. 'ఓహో జాంబియా , ఒలంపెల్లి జాంబియా. నాతోని మాట్లాడు నాంపల్లి జాంబియా. ఏమేమి కావాలె సామికి నల్లగొండ మౌలాలికి '.. ఈ పాట వినగానే గ్రామీణ ప్రాంతాల్లో పీర్ల చావడిలో వెలసిన పీర్లు , నిప్పుల గుండం చుట్టూ మతాలకు అతీతంగా స్నేహపూర్వక సంబంధాలతో చేసే అలయ్ బలయ్ , భక్తి శ్రద్ధలతో ప్రతీ ఏటా నిర్వహించే మోహర్రం (పీర్ల పండుగ) గుర్తొస్తాయి.పదిరోజుల పాటు జరుపుకునే ఈ పండుగకు తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ప్రజాస్వామ్యం కోసం , మానవ హక్కుల కోసం పద్నాలుగో శతాబ్దం క్రితమే జరిగిన చరిత్రాత్మక పోరాటమే మోహర్రం. ఈ పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు.షియా తెగవారు ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త మహమ్మద్ మనవళ్లు హసన్ , హుసేన్ ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీర్లని ఊరేగిస్తారు. పీరుల్ని పీర్ల చావడిలో ఉంచి నిప్పుల గుండం తొక్కుతూ తమ భక్తిని చాటుకుంటారు. ఇట్టి కార్యక్రమంలో బోర్లకుంట వెంకటేష్,జునుగురు చంద్రశేఖర్,దుర్గం రాజేందర్,జునుగురు శ్రీనివాస్, కామెర భానుప్రసాద్,గడ్డి జగన్,జునుగురు సత్తన్న,జునుగురు భీమలింగు, జునుగురు రవీంధర్,గంగన్న, దుర్గం లచ్చన్న, భక్తులు , గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం

**- హాజరైన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి**



తలమడుగు జులై 04( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రం లోని సెంటర్ రెండవ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శుక్రవారం శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీ కుమ్ర ఈశ్వరి బాయి హాజరయ్యారు. ఈసందర్భంగా గర్భిణీనికి వస్త్రాలు పూలు పండ్లు స్వీట్ లను అందించి ఘనంగా శ్రీమంతం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి గారు మాట్లాడుతూ గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సీమంతాలు ఈ అవగహన కల్పించడానికి ఒక మంచి మార్గ మని ఆమె అన్నారు. అలాగే మహిళలు గర్భం దాల్చిన వెంటనే స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో పేరు నమోదు చేసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఓ పూట భోజనంతో పాటు అవసరమయ్యే పౌష్టిక పదార్థాలను తీసుకోవాలనిఅన్నారు అనంతరం ఇటీవల వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో 12 వ ర్యాంకు సాధించిన తలమడుగు మండల కేంద్రానికి చెందిన నీలగిరి సాయిమిత్రని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీ కుమ్ర ఈశ్వరి బాయి అభినందించి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఎంపిడివో శేఖర్ బారసా నాయకురాలు సునీత రెడ్డి అంగన్వాడీ టీచర్లు మంజుల రమణ పద్మ ఆశ వర్కర్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

# సిపిఐ ఇచ్చోడ మండలం కార్యదర్శిగా కల్లెపెల్లి గంగయ్య

ఇచ్చోడ జులై 04,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండలం కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శిగా కల్లేపల్లి గంగయ్య, కార్యదర్శి సుభాష్ ను శుక్రవారం ఎన్నిక చేశారు. సిపిఐ పార్టీ మండల నాలుగవ మహాసభను జిల్లా కార్యదర్శి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పేదలకు అండగా ఎర్రజెండా ఉంటుందని అదే మా జెండా అని ఇచ్చోడ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య మాట్లాడుతూ తెలిపారు. నమ్మకంతో అవకాశం కల్పించిన సిపిఐ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అన్నేల లక్ష్మణ్, విలాస్, మెదపట్ల రాజేందర్, బోదాసు రవి, దుబ్బాక అశోక్, రాజేశ్వర్, బొజ్జ రాజ్ కుమార్, దుబ్బాక లక్ష్మణ్, సోహన్ సంజు, ముదుగు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట పడితే భవిష్యత్తు బాగుంటుంది

**-ఉపాధ్యాయుడు మాలోత్ భద్రు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బీ మణుగూరు జూలై 04 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బడిబాట పడితే భవిష్యత్తు బాగుంటుందని యాచకురాలికి నచ్చ చెప్పి తన కూతురిని ఉపాధ్యాయుడు మాలోత్ భద్రు బడి బాట పట్టించాడు. శుక్రవారం ఉదయం పట్టణంలోని పూల మార్కెట్ సెంటర్ లో యాచకురాలు తన కూతురిని వెంటబెట్టుకొని భిక్షాటన చేస్తుండగా గమనించిన శివలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని విధులు నిర్వహిస్తున్న మాలోత్ భద్రు ఆ తల్లితో మాట్లాడి తన కూతురిని ప్రతిరోజు పాఠశాలకు పంపిస్తే అమ్మాయి భవిష్యత్తు బాగుంటుందని చెప్పి తనే స్వయంగా ఆ విద్యార్థిని తన ద్విచక్ర వాహనంపై పాఠశాలకు తీసుకువెళ్లాడు. ఆ విద్యార్థికి కావలసిన వస్తువులు బుక్స్ స్టాల్ కి వెళ్లి స్కూల్ బ్యాగ్, పలక, గొడుగు, పెన్నులు, పెన్సిల్ ఇప్పించి ప్రతి రోజు స్కూల్ కి వచ్చి విద్యా బుద్ధులు నేర్చుకుంటే ఉన్నత స్థాయికి చేరుకుంటావని తెలియజేశారు. ప్రభుత్వ స్కూల్లో నాణ్యమైన విద్య, ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్నం భోజనం ప్రవేట్ పాఠశాలలకు దీటుగా విద్య అందిస్తుందని తెలిపారు. విద్యాబుద్ధులు నేర్చుకునే వయస్సులో స్కూల్ వెళ్లకుండా వివిధ రకాల దుకాణాల్లో పనికి వెళితే వారి వివరాలు తెలియజేయాలన్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడిబాట పట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంధర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు, స్థానికులు, సహచర మిత్రులు, నేతాజీ వాకర్స్ ఆయనను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి

**- పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం**




భద్రాచలం జులై 4 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో డీఈవో ఎం.వెంకటేశ్వర చారి,కి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు ముఖ్యంగా పాఠశాలలలో తాగునీటి సమస్య మరియు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని మరుగుదొడ్లు శుభ్రపరచడానికి కార్మికులు లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు లేక విద్యార్థులు శారీరకంగా మరియు మానసికంగా ఎదగలేక పోతున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణం జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి అరుణ్. జె.చంటి. బి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- సిఐటియు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ..**



భద్రాచలం జులై 4 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ సెంటర్లో అమరవీరుల స్థూపాల వద్ద జరిగిన ప్రారంభ కార్యక్రమంలో సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదవ తేదీ దేశవ్యాప్త సమ్మె నిర్వహించాలని కార్మిక ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఉద్యోగులు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం పది గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, బిజెపి ధ్దాని మిత్రపక్ష పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో వీటి అమలు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ఈ సమ్మెలో వ్యవసాయ కార్మికులు రైతులు దేశంలో ఉన్న సమస్త రంగాల ప్రజలు పాల్గొంటున్నారని అన్నారు. కాబట్టి ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఇప్పటికే విస్తృతమైన ప్రచారం జరుగుతోందని, జూలై 9 వ తేదీన పెద్దర్యాలీజరుగుతుందని,ఆ ర్యాలీలో కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు, ఎం బి నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం స్వామి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పోరాటాలు ఆందోళన ద్వారానే ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, పట్టణ అనుబంధ సంఘాల రంగాల నాయకులు వై వి రామారావు, కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, అప్పారి రాము, ఏ నరసింహాచారి, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, డి సతీష్, ఎస్ జాకీర్ హుస్సేన్, టీ ముత్తయ్య, జి రామరాజు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులే:

**- చావా వెంకటేశ్వరరావు వర్ధంతి సభలో భాగం హేమంతరావు**



తిరుమలాయపాలెం జులై 04 నిజం చెపుతాం న్యూస్సాయుధ తెలంగాణ పోరాటంలో నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులంతా ఏకమై పేద ప్రజల పక్షాన పోరాడింది కమ్యూనిస్టులే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన స్వర్గీయ కామ్రేడ్ చావా వెంకటేశ్వరరావు 11వ వర్ధంతి కి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అధ్యక్షతనలో ఆయన మాట్లాడుతూ సాయిధ తెలంగాణ పోరాటంలో నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడింది చావా వెంకటేశ్వరావు అని అన్నారు. దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడి భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి దొరల ఆధీనంలో ఉన్న వందల ఎకరాల భూ ములను పేద ప్రజలకు పంచిన ఘనత చావా వెంకటేశ్వరరావు కి ఉందని తెలియజేశారు. కొక్కిరేణి గ్రామం తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ పార్టీ ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండి సురేష్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మహమ్మద్ మౌలానా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డిసిసిబి డైరెక్టర్ సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ,సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహ కార్యదర్శి చీమ రామకృష్ణ, మండల నాయకులు చావా వెంకట్రావు, మల్లేపల్లి జనార్ధన్, మధు,బీఆర్ఎస్ నాయకులు గడ్డం వీరభద్రం, గంట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



భద్రాచలం జులై 4( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి తెలిపారు ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మూడు నాలుగు రోజుల నుంచి వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కారణంగా విపరీతంగా దోమలు ప్రబలుతున్నాయని పరిసరాలు కూడా మురికి గుంటలతో నిండి ఉంటున్నాయని ప్రజలు వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు ప్రభుత్వం తక్షణమే దోమల మందు ప్రతి కాలనీలలో కొట్టాలని దోమలు నివారించాలని అలాగే ప్రతి కాలనీలో రక్త పరీక్షలు కేంద్రాలను ఏర్పాటు చేసి డెంగు మలేరియా వంటి ప్రమాదకర జ్వరాలను నియంత్రించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య బృందం ఉండాలని స్కానింగ్ వంటి సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుజాత రమణి దుర్గ కనక దేవి దుర్గారావు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు వెళుతూ ఎన్ఎస్పి లస్కర్ మృతి

**- ఎదురుగా వస్తున్న సుబాబుల్ లోడ్ ట్రాక్టర్ ఢీ**

**- చికిత్స పొందుతూ బాధితుడు మృతి**





బోనకల్: జులై 4 నిజం చెపుతా%శీ% బోనకల్ మండలం రావినూతల గ్రామంలోని రోడ్డు ప్రమాదం జరిగింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, అతివేగంగా వస్తున్న సుబాబుల లోడు టాక్టర్ , బోనకల్ నుండి జానకిపురం వైపు విధులకు వెళ్తున్న ఎన్ఎస్పి లస్కర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలయి, రక్తస్రావం కావడంతో, హుటా హుటిన ప్రవేట్ వాహనంపై బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, వారు ప్రథమ చికిత్స అందిస్తుండగా అక్కడే చికిత్సపొందుతూ కలకోట గ్రామానికి చెందిన య%శీ%గల అప్పయ్య(45 )మృతి చెందాడు, బోనకల్ ఎస్సై పి, వెంకన్న .పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియపరిచారు,108 కి కాల్ చేయగా అవి అందుబాటులో లేక, రకా అక్కడే సమయం వృధా అయిపోయి, ఒక నిండుప్రాణం పోయిన సంఘటన బోనకల్ మండల%శీ% లో చోటుచేసుకుంది , మృతునికి ,భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు, అప్పయ్య మరణ వార్త విని గ్రామంలోని విషాద చా అలుముకున్నాయి, బంధువులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

## ఎల్బీనగర్.కాంగ్రెస్ మహాసభకు తరలి వెల్లిన మండల్ నాయకులు

**- మల్లికార్జున్ కార్గే పిలుపుతో కదిలిన కాంగ్రెస్ కార్యకర్తలు**



బోనకల్ ,జూలై 4 ,నిజం చెపుతాం: తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు %�ుఁ% ఆర్థిక %ఁ% విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ %ాదీ% స్టేడియంలో జరగనున్న గ్రామ, మండల పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు భారీ బహిరగసభలో పాల్గొనేందుకు బోనకల్ మండలం నుంచి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మధిర నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల అధ్యక్షులు గాలి దుర్గారావు , గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే పిలుపుమేరకు హైదరాబాదులో జరుగుతున్న భారీ బహిరంగ సభకు మండల కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లడం జరిగింది ,ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు క్రియాశీలక సభ్యులు నాయకులు వెళ్లారు,

## విద్యార్థులు ప్రగతికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దోవాదపడాలి -టీ.రమ,



భద్రాచలం జులై 4(నిజంచెపుతా%శీ% న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి సందర్శించారు.పాఠశాల తరగతులను ఉపాధ్యాయుల బోధనను గమనించడం జరిగింది. తరగతుల పరిశీలన అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల పనితీరు సంతృప్తికరంగా ఉందని సామర్థ్యాల సాధనలో వెనుకబడిన పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేసి విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ొరాజా శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**- మండల విద్యాధికారి సర్దార్ నాయక్..**




మాడ్గుల జులై 04 (నిజం చెపుతాం):మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాల ఉపాధ్యాయినీలకు సమయపాలన పాటించాలని సూచించారు.విద్యార్థినిలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వసతులను సక్రమంగా కల్పించాలని,మెను ప్రకారం భోజనం అందించాలని విద్యార్థినీల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అదేవిధంగా ఉపాధ్యాయునీలకు పలు రకాల సూచనలు,సలహాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. విద్యార్థుల కొరకు స్టోర్ రూమ్ లో నిలువచేసిన బియ్యాన్ని, ఆహార పదార్థాలను,పండ్లు, కూరగాయలతో పాటు తదితర సరుకులను పరిశీలించి విద్యార్థినిలకు నాణ్యత గల వాటిని అందించాలని కస్తూర్బా ప్రత్యేక అధికారికి సూచించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయునీల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో హైడ్రా అధికారుల చర్యలు

శేరిలింగంపల్లి, జులై 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నాలా అక్రమాణాలపై హైడ్రా అధికారులు ఝుళిపిస్తున్నారు. నల్లగండ్ల చెరువు నుంచి చందనగర్ వరకు విస్తరించి ఉన్న లింగంపల్లి నాలా వెంట అక్రమ నిర్మాణాలను శుక్రవారం తొలగిస్తున్నారు. నాలా విస్తరణకు 16 మీటర్లుగా నిర్ణయించిన అధికారులు, అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్నారు. ఈ చర్యలు భవిష్యత్తులో ఎదురయ్యే వరద ముప్పును తగ్గించడంలో సహాయపడతాయని అధికారులు తెలిపారు.



# ఒకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ అధ్యాపకులకు న్యాయం చేయండి...

**- సీఎం కి విజ్ఞప్తి : క్వాలిఫైడ్ వొకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్**

సోమాజిగూడ జూలై 4(నిజం చెప్తాం): సీఎం గారు ఒకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ అధ్యాపకులకు న్యాయం చేయండి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ...గత 23 ఏండ్లు గా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తూ నిరుపేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుతున్న ఒప్పంద అధ్యాపకులకు 411 శాంక్షన్ పోస్టులు మంజూరు చేసి ఆదుకోవాలని క్వాలిఫైడ్ వొకేషనల్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ రవిశంకర్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.గత ప్రభుత్వం ఇంటర్ విద్యా వ్యవస్థలో జనరల్ విభాగం లో అందరినీ రెగ్యులర్ చేసి ఒకేషనల్ విభాగంలో 411 మందిని వివిధ కారణాలతో పక్కన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేసారు. నిన్న గాక మొన్న మంజూరు చేసిన కొత్త జూనియర్ కాలేజెస్ కు 273 పోస్టులను మంజూరు చేస్తూ ఒకేషనల్ అధ్యాపకులను మరచిపోవడం అత్యంత బాధాకరం



అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే 411 పోస్టులను మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని రవిశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం లో హసీనా, గౌతం, చందు, రవి, ఆంజనేయులు, నగేష్, శివానంద్, రామస్వామి, వంశీకృష్ణ, మల్లయ్యా, శ్రీనివాస్, జ్యోతి, నర్సమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జులై 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు తేలెత్తకుండా కొత్త పైపులైన్ల నిర్మాణం చేపడుతామని జలమండలి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, హెచ్ డబ్ల్యూ ఏం ఎస్ మరియూ ఎస్ బి వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, లింగారెడ్డి, సురభి కాలనీ అధ్యక్షులు శేఖర్, కొందండ రామ్, కుమార్, కొండల్ రెడ్డి, నయీమ్, అశ్రఫ్, నరసింహ, కొండల్ రావు, మహిళలు లక్ష్మి, కుమారి స్థానిక కాలనీవసూలు తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కలకు టీకాలు వేయించుకోవాలి

**- మండల పశు వైద్య అధికారి డాక్టర్ శంకర్ యాదవ్..**

మాడ్గుల జులై 04 (నిజం చెపుతాం) కుక్కల లో వచ్చే ప్రాణాంతకమైన వ్యాధిని అరికట్టే ఎందుకు పెంపుడు కుక్కలు ఉన్న ప్రతి ఒక్కరు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్య ఇన్ చార్జ్ అధికారి డాక్టర్ శంకర్ యాదవ్ సూచించారు.ఈ సందర్భంగా ప్రపంచ జూనోటిక్ 'డే'ను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో అదేవిధంగా ఇర్విన్ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రాణాంతకమైన వైరల్ ఈ వ్యాధి కుక్క కాటు ద్వారా మనుషులకు,పశువులకు



సంక్రమిస్తుందని ఈ వ్యాధిని పైన తెలిపిన టీకా ద్వారానే నియంత్రించవచ్చని ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల పెంపుడు కుక్కల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ సీఈఓ...

రాజపేట,జులై 4(నిజంచెపుతాం)రాజపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ శోభరాణి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో భోజన వసతి, బోధన విధానం, లైబ్రరీ, వంట శాలను పరిశీలించి.ఆహార నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జడ్చర్లలో ఇసుక దందా బహిరంగంగా సాగుతుంది

జడ్చర్ల జూలై 4 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమంగా తరలించడం నేరమని చెప్పిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుకని తరలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అక్రమ రవాణా నిత్య కృత్యంగా మారింది ఇసుకను ప్రభుత్వ అనుమతులు లేకుండానే రవాణా చేస్తున్నారు జడ్చర్ల లోని ఒక ఇంటి ముందు డంపు చేయడం జరిగింది ఈ విషయంపై నిజం చెపుతాం పత్రిక ప్రతినిధి స్థానిక ఎమ్మార్వో నర్సింగరావు ను సంప్రదించగా ఇసుక రవాణాకు ఎటువంటి అధికారిక పర్మిషన్ లేదని ఇసుక దింపిన దగ్గరికి అధికారులు వెళ్లి దర్యాప్తు చేస్తారని వెల్లడించారు అలానే కేసులు నమోదు చేస్తామని తెలిపారు



# ఎల్ బీ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభకు బయలుదేరిన శేరిలింగంపల్లి నియోజక వర్గ కొండాపూర్ మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

**- షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్**

జులై 24 శుక్రవారం (నిజం చెపుతాం న్యూస్ )ఈరోజు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుల సమ్మేళన కార్యక్రమానికి లీగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కారియదర్శి జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలులుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మొహమ్మద్ బషీర్ ఉద్దీన్ఏఐపీసీ మెంబర్ తెలంగాణ, షైక్ ఖాజా పాషా రంగారెడ్డి డిస్టిక్ జనరల్ సెక్రటరీ, మొహమ్మద్ జలీల్, మొహమ్మద్ మొయజ్, సైద్ బాబా కాంగ్రెస్ నాయకులు,సైద్ చంద్ పాషా, సైద్ హషం, మొహమ్మద్ యూసఫ్,



సైద్ అహ్మద్, మొహమ్మద్ గౌస్, మహమ్మద్ అమీర్,బస్తి మరియు కాంగ్రెస్ కారియకర్తలు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే కసిరెడ్డి తోనే సాధ్యం

**- కాంగ్రెస్ యువ నాయకుడు ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం..**



మాడ్గుల జులై 04 (నిజం చెపుతాం):గత బిఆర్ఎస్ ప్రభుత్వ10యేండ్ల పాలనలో మాడ్గుల మండలం అభివృద్ధికి నోచుకోక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాయాంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో మండలంలోని గ్రామాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం అన్నారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నిజం న్యూస్ తో మాట్లాడుతూ మండలంలోని ఇర్విన్ గ్రామానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే నిధులనుండి అత్యధిక నిధుల మంజూరుకు కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు కాంగ్రెస్ యువ నాయకుడు ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం అన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి ఎప్పటికప్పుడు తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఇటీవల ఇర్విన్ గ్రామపంచాయతీకి 6 లక్షల నిధులతో రెడ్డి పురంలో ఒక ఐమాక్స్ లైట్, దిల్ వార్ ఖాన్ పల్లిలో ఒక ఐమాక్స్ లైటు,ఇర్విన్ లో రెండు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా గ్రామానికి 47 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అత్యధికంగా ఎస్సీ మాల,మాదిగలకు 21 ఇండ్లు మంజూరు చేయించడం చాలా గర్వంగా ఉందని ఆయన చెప్పారు.రాబోయే రోజులలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద మధ్య తరగతి కుటుంబాలను అభివృద్ధి పతంలో తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉ ఒటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలు నిరంతరం ఆదర్శనీయం

**- బీవీపీ సంస్కార్ కన్వినర్ చినుకని యువరాజు**

చౌటుప్పల్,జులై 4 (నిజం చెపుతాం): యువతలో స్ఫూర్తి నింపే స్వామివివేకానంద బోధనలు నిరంతరం ఆదర్శనీయమని భారత్ వికాస్ పరిషత్ కొమురంభీమ్ శాఖ సంస్కార్ కన్వినర్ చినుకని యువరాజు అన్నారు.భారత్ వికాస్ పరిషత్ కొమరం భీం బ్రాంచ్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా పురపాలక పరిధిలోని తంగడపల్లిలో గల స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ..స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త,యువతకు మార్గదర్శకుడని అన్నారు.స్వామి వివేకానంద జీవితం ఆత్మబలంతో కూడిన సందేశాలు ప్రతి యువకుల్ని మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత ఆధ్యాత్మిక గొప్పదాన్ని చాటిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు.భారతీయ




సంస్కృతి ఆధ్యాత్మికత గొప్పతనాన్ని,యువతలో స్ఫూర్తి నింపే ఆయన బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్,కార్యదర్శి నేదనూరి గణేష్,రాచమల్ల వెంకన్న బొల్లమోని శ్రీశైలం,గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,సర్వేలు,జులై04,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సర్వేల్ గ్రామానికి చెందిన చిలకరాజు మల్లయ్య 60,000/- యం. ఆంజనేయులు,40,000/- చెరుకు నవ్య,20,000/- బోయ వంశీ, 18,000/- బాలగోని పరమేశ, 17,000/- లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్,ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షులు సుక్క స్వామి,కోశాధికారి వీరమల్ల పెంటయ్య,కార్యదర్శి బోయ నర్సింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్,బాజా అంజయ్య,చిలకరాజు రాజు,సింగిల్ విండో డైరెక్ట్ పగిళ్ల యాదయ్య,చర్ల



మహేష్,చిలకరాజు విజయ్,గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.–

# గొప్ప దార్శనికుడు కొణిజేటి రోశయ్య...

**- బయ్యారం తహశీల్దార్ నాగరాజు.**

బయ్యారం:జులై. 04.(నిజం చెపుతాం)ముఖ్యమంత్రి గా,రాష్ట్ర గవర్నర్ గా,ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా



ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,రెవిన్యూ సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

# ఎంతో గొప్ప వ్యక్తిత్వం..ఎన్నో పదవులు..ఉత్తమ విలువలు కలిగిన మహనీయుడు





**- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.**

రామగుండం జులై 4 నిజం న్యూసఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 50 ఏళ్ల క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉన్నా వివాద రహితుడిగా పేరు పొందారని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా జరిగాయి.రామగుండ%శీ% పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఎంతో గొప్ప వ్యక్తిత్వం..ఎన్నో పదవులు..ఉత్తమ విలువలతో..ఆ పదవులకే వన్నెతెచ్చిన రాజకీయ దురంధరుడు రోశయ్య అని అన్నారు.తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో అందరివాడు,ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య సేవలు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో..స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్.భీమేష్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్,ఎ ఓ శ్రీనివాస్,సూపరిన్ డింట్ లు సందీప్,ఇంద్రసేనా రెడ్డి,సంధ్య,ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, మల్లేశం,సిసి హరీష్, సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది, అర్మడ్,స్పెషల్ పార్టీ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా..కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు



రామగుండం జూలై 4, (నిజం న్యూస్) ఆర్జి.వన్ జి . ఎ ం కార్యాలయంలో..మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ ఎస్.ఓ.టు జి.ఎం ఆంజనేయ ప్రసాద్ పాల్గొని రోశయ్యకు చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా,16 సార్లు, ఆర్థిక మంత్రిగా విధులు నిర్వహించారు అని, ఆయన చేసిన సేవలను కొనియాడరు.ఈ కార్యక్రమంలో..పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రవణ్ కుమార్,ఏఐటియుసి ప్రతినిధి పద్మ ఇతర అధికారులు వేణు హనుమంత రావు,భీమా, వీరా రెడ్డి,మోహన్ రావు, సాంబశివరావు,జి.ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతం అయినా మెగా జాబ్ మేళా. భూక్య జంపన్న



ఏటూరునాగారం(ములుగు) జులై4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా కేంద్రంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా వివిధ గ్రామాల నుండి ఎంతోమంది యువతీ, యువకులు మెగా జాబ్ మేళాకు రావడం జరిగింది. మెగా జాబ్ మేళాలోని ఫోస్కన్ , ఆవిష్కరన్, ప్రీమియర్ ఎనరజిస్, రాధింటెంట్, కంపెనీలు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినా యువతీ, యువకులకు నేరుగా అపైట్మెట్ లెటర్ ఇప్పించి యువతకు సుమారు 150 మంది యువతీ యువకులకు ఉపాధి అందించారు.భూక్య జంపన్న మాట్లాడుతు ఈ సమాజం లో పేదరిక నిర్మూలనకై తనవంతుగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అన్ని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి తన అంతిమ లక్ష్యం అన్ని అన్నారు.యువతీ యువకులు తమ సొంత కాళ్ళ మీద తాము నిలబడి కుటుంబానికి అండగా ఉండాలి అన్ని అన్నారు.నేటి యువత దేశానికి ఆదర్శం అన్ని అన్నారు.ఈ ప్రజలకు సేవ చేయడమే ఆ దేవుడు నాకిచ్చిన పెద్ద వరం అన్ని వాక్యానిచ్చారు.ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి మరియు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో వచ్చిన యువతీ, యువకులు.ఇంతటి చక్కని అవకాశాన్ని కల్పించిన భూక్య జంపన్నకి ధన్యవాదములు తెలిపిన యువతీ యువకులు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం...

**- జిల్లా కలెక్టర**
**- మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.**



మహబూబాబాద్, జూలై -04- టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్ )శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి ఒచెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు.మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్అధికారిఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**- హెచ్ ఎం జి.అర్జున్ నాయక్**


డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 4 నిజం న్యూస్ మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం విద్యార్థిని విద్యార్థులకు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గారి జన్మదిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మరిపెడ వాసవీ క్లబ్ సంయుక్తంగా గ్లాసులు,ప్లేట్లు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్యవైశ్య సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు మాట్లాడుతూ ఎంతో దార్శనికత,ముందు చూపు కలిగిన మాజీ గవర్నర్,మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదిన పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం 150 మంది విద్యార్థులకు విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరుగిందని అన్నారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీఎస్ఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్,కిరాణా అసోసియేషన్ ప్రతినిధులు మచ్చ.వెంకట నరసయ్య,వుప్పల నాగేశ్వరరావు, కందిబండ ప్రసాద్ తల్లాడ చంద్రమోహన్ బుద్ధ శ్రీను,గర్రెపెల్లి.వెంకన్న ఉప్పల.సత్యనారాయణ భరత్,మధు,పురుషోత్తం పాఠశాల ఉపాధ్యాయ బృందం



ఎ.సునీల్ కుమార్,జి మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్, కవిత,ఆదిలక్ష్మి,సారిక తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి

**- లంబాడి ఐక్యవేదిక మరిపెడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నేతవత్ అశోక్ నాయక్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 4 నిజం న్యూస్ పెద్దపూసల కార్తి మొదటి మంగళవారం జులై 8వ తేదీన చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజుసీత్ల భవాని( గోడ్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని లంబాడి ఐక్యవేదిక మరిపెడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నేతవత్ అశోక్ నాయక్ కోరారు. లంబాడీలు జరుపుకోనే మొదటి పండుగ, ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని, గో సంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారా మ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రా ల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల, జాతి పెద్దల, కుల పెద్దల, కుల సంఘాల నాయకులను సంప్రదిం చి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని, కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని అశోక్ నాయక్ కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

-జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.

బయ్యారం:జులై.04.(నిజం చెపుతాం)బయ్యారం గాంధీ సెంటర్ లో తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రక అవసరమని,నైజాం రజాకార్లు భూస్వాములకు వ్యతిరేకంగా భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఆయుధాలు చేతబట్టి దళాలుగా ఏర్పడి తిరుగుబాటు చేశారన్నారు. వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో భూస్వామ్య దోపిడీ,కౌలు సమస్య,వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా భారీ ఎత్తున జరిగిన ర్యాలీ సందర్భంగా భూస్వాములు ఆ ర్యాలీపై కాల్పులు జరుపగా దొడ్డి కొమరయ్య వీరమరణం చెందాడు.1946 1951 వరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రజాకారులకు వ్యతిరేకంగా సాగిందని ఫలితంగా మూడు వేల గ్రామాల విముక్తి జరిగి10 లక్షల ఎకరాల భూమి నీ పేదలకు పంచారన్నారు.ఈ క్రమంలో అనేక ప్రాంతాలలో చాలామంది అమరత్వం పొందారన్నారు.బయ్యారం ప్రాంతంలో బండ్లకుంట గ్రామంలో రజాకారులు,భారత సైన్యం కలిసి దామినేని వెంకటేశ్వరరావు,కంచర బుచ్చిమల్లు,కంబాల చంద్రయ్య,అనేక మందిని కాల్చి చంపారని వారి అమరత్వం వృధా కాదని ఈ నేపథ్యంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులను త్యాగాలను నెమరు వేసుకుంటూ జరిగేటటువంటి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం ,ఏపూరి వీరభద్రం,నేతకాని రాకేష్,ఎస్కే యాకూబ్ పాషా,కొదుమూరి నాగేశ్వరరావు ,బి రెడ్డి సంఘయ్య,వీరబోయిన ఐలయ్య, పొన్నం రమేష్ మురళి,సోమవరపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## దలైలామా వారసుడి ఎంపిక: చైనాకు భారత్ కౌంటర్

టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో అనవసర వ్యాఖ్యలు చేస్తున్న చైనాకు భారత ప్రభుత్వం గట్టిగా బదులిచ్చింది. అది పూర్తిగా మతపరమైన విషయమని, అందులో జోక్యం చేసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఇది తమ దీర్ఘకాలిక విధానమని, దానికే కట్టుబడి ఉంటామని

# మరిపెడ లో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 4 నిజం న్యూస్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా మరిపెడ తాసిల్దార్ ఆఫీస్ లో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది తాసిల్దార్ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా గొప్ప సేవలు అందించిన వారు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇతర రాష్ట్రాలు గవర్నర్గా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితం అంతా ప్రజా సంక్షేమం నిస్వార్ధ సేవకు అంకితమైందని తాసిల్దార్ కృష్ణవేణి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో , డిటి సూచిత్ర, ఆర్ ఐ శరత్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రజని తదితరులు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి.

**- భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగ)జూలై4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో::ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు.శుక్రవారం వెంకటాపురం మండలం రాచపల్లి గ్రామంలో, మల్లాపురం హ్యాబిటేషన్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా?,ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదిSర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలోఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం శుక్రవారం



వెంకటాపురం మండలం తహసిల్దార్ కార్యాలయం లో రికార్డ్ రూమ్ పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూగూర్ రెవిన్యూ గ్రామం లో డ్రోన్ సర్వే పై ఏ డి సర్వే డిపార్ట్మెంట్, సర్వేయర్లు మరియు ఏజెన్సీ లు నిర్వహించిన సర్వే తీరును అధికారులు కలెక్టర్ కు వివరించారు. సర్వే మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సుల దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆరా తీశారు.దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వెంకటేష్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ దేవరాజు, తహసిల్దార్ వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా గొప్ప సేవలందించారు





**- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జులై4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా పౌర సంబంధాల అధికారి యం డి రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, సలీం రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసిఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్రముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని రశయ్యసేవల్నిస్మరించుకున్నారు.

# మహిళ అండర్ మేనేజర్ లకు,రెస్క్యూ సర్టిఫికెట్లు అందించిన జీ.ఎం శ్రీనివాస్ రెడ్డి

రామగుండం జూలై 4, (నిజం న్యూస్) ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్ లో..ఇనిషియల్ రెస్క్యూ లో రెండు వారాల శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్ లకు,సర్టిఫికెట్స్ డ్రెస్ కోడ్ అందించారు.ఈ కార్యక్రమనికి రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై,సర్టిఫికెట్స్ అందజేశారు. మొట్టమొదటిసారిగా సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు,రెస్క్యూ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమములో..రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ తిరుపతి,మూర్తి,ట్రైనర్స్ కిషన్ రావు,రెస్క్యూలర్రియు శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళామేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**- సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జులై4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, క్యాజువల్టీ, పి.ఎన్. సి., డెంగు వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలు తీరును అలాగే మెనూ ప్రకారంగాఅందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను మొదలగు విషయాలను రోగులనుఅడిగితెలుసుకున్నారు. హాస్పిటల్కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పటల్ సూపరిండెంట్ సురేష్ కు తెలిపారు. అలాగే హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి




కారిడార్లో లీకవుతున్న నీటి తిరును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య జయంతి...

జడ్చర్ల జూలై4, (నిజం చెపుతాం) శనివారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రోశయ్య మాజీ ముఖ్యమంత్రి మరియు గవర్నర్ జయంతి ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత , మరియు వైస్ చైర్పర్సన్ పాలాది సారిక , కౌన్సిల్ సభ్యులు ఉమా శంకర్ గౌడ్ , సుంక సారి రమేష్ , చైతన్య చౌహన్ , కుమ్మరి రాజు గారు, రహీం , ఇంచార్జ్ ఆర్ ఐ లు రామ్మోహన్ రావు , శంకర్ గారు,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# రెండు లారీలు ఢీ. ముగ్గురు సజీవ దహనం..

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 4 నిజం న్యూస్ ఖమ్మం వరంగల్ నేషనల్ హైవే 563 పై శుక్రవారం తెల్లవారుజామున ఉదయం నాలుగుగంటలకు ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొట్టడంతో మంటలు అంటుకొని ఇద్దరు డ్రైవర్లు ఒక క్లీనర్ సజీవ దహనం అయ్యారు. వివరాలకు వెళ్తే నేషనల్ హైవే ఎల్లంపేట స్టేజి దగ్గర గ్రానైట్ వరంగల్ నుండి ఆంధ్రప్రదేశ్ కు వెళ్తున్న లారీ మరియు విజయవాడ నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ రెండు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల లారీకు మంటలు అంటుకొని ఇద్దరు డ్రైవర్లు ఒక క్లీనర్ అక్కడికక్కడే సజీవ దహన అవడం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మరియు పోలీస్ శాఖ సహాయక చర్యలో పాల్గొనడం జరిగింది. సుమారు రెండు గంటల తర్వాత ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకురావడం జరిగింది, రోడ్డుపై మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఏర్పడడం వల్ల పోలీసు వాళ్ళు శ్రమించి ట్రాఫిక్ ని



క్లియర్ చేయడం జరిగింది ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని పోలీసు వారు వెల్లడించడం జరిగింది

# సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గపు చర్య



**-కాంగ్రెస్ ఆరు హామీలు,420 డ్రామాలు..!**
**-మాజీ శాసనసభ్యులు భానోత్ హరిప్రియ నాయక్.**

బయ్యారం:జులై. 04.(నిజం చెపుతాం)బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డిపిఆర్ తయారుచేసి 3200 కోట్లు నిధులు కేటాయించి ఉన్నామని దాన్ని పరిగణలోకీ తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.శుక్రవారం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని గత బిఆర్ఎస్ పాలనలో మండలంలో 600 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి పాలనలో నర్సా తండా,తీత్రి తండా గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వలేదని అన్నారు.బయ్యారం పెద్ద చెరువు కు దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీరు తెస్తామని చోటామోటా నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని,ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మన కళ్ళ ముందు నుండి నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గాన్ని ఎడారిగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, దీనిపై మాట్లాడవలసిన స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని మండిపడ్డారు.మున్నేరు ప్రాజెక్టు డ్యాం కు 160 కోట్లు కెటాయించి నిర్మాణాలు చేయాలని మంత్రి పొంగులేటి నీటిని పాలేరుకు తరలించాలని చూస్తున్నారని, ఇక్కడ రైతులు ఏమైపోయినా పర్వాలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారైనా దీనిపై నోరు మెదపడం లేదని,గత డీపిఆర్ కు నిధులు మంజూరు చేయాలని,లేనియెడల దశలవారీగా రైతుల మద్దతు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ నాయకులను నిద్రపోనివ్వమని అన్నారు. మండలంలో 2023 లో 9 కోట్ల నిధులతో పలు పనులకు మంత్రి శంకు స్థాపనలు చేస్తే,నేటి కాంగ్రెస్ చోటా,మోటా నాయకుల తప్పుడు మాటలు విని,మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆవే పనులకు శిలా ఫలకాలు ఆవిష్కరించడం జనం నవ్వు కుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు క్షేత్ర స్థాయిలో అమలు కాలేదన్నారు,పంచాయతీ ల పాలన పడకేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టి మూడోసారి రైతుభరోసా వేశారని ఆరోపించారు.బూటకపు మాటలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడం ఎవరు ఆపలేరని అన్నారు.మండలంలోని ఏజెన్సి గ్రామాలకు బస్ సౌకర్యం గురించి ఎమ్మెల్యే నోరు ఎందుకు మేదపడం లేదని అన్నారు.అనంతరం పలు సమస్యలపై మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రం అందించారు.అనంతరం గంధంపల్లి గ్రామంలో బిగ్ టీవి రిపోర్టర్ నర్సింహారావు పై ఈ మధ్య కాలంలో దాడి జరిగిన విషయం తెలుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి,మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు,లక్ష్మణ్ నాయక్,మురళీకృష్ణ, ఐలయ్య,సంపత్ యాదవ్,భద్రయ్య,ఉదయ్,చంద్ర మౌళి, సింగారం శ్రీను, గంగుల సత్యనారాయణ,జెర్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి తరువులే గురువులు.....

జడ్చర్ల జులై4 (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాపూర్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మరియు జడ్చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణ%శీ% కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఈవో విద్యార్థులకు సూచించారు చెట్లు బతికినన్ని రోజులు నీడనిచ్చి పూలనిచ్చి ఫలములు ఇచ్చి చనిపోయిన తర్వాత కూడా చెట్లు మానవాళికి ఉపయోగపడుతున్నాయని అవి మనందరికీ గురువు లాంటివని జడ్చర్ల సిఐ కమలాకర్ చెప్పారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అనంతప్ప మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి చెట్లను కాపాడడంకాలుష్యం నుండి ప్రకృతిని కాపాడడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు ఈ కార్యక్రమంలో దాదాపు పదివేల రూపాయల విలువ గల చెట్లను ఇప్పించు నందుకు గ్రామస్తుడైన కేశవులు ను ఘనంగా



సన్మానించారు ఈ కార్యక్రమంలో సీఎం ఓ బాలు యాదవ్ మాట్లాడుతు విద్యార్థులు చిన్న పనులు నుంచే ప్రకృతిని కాపాడడం నేర్చుకోవాలని అదే మనందరికీ కాపాడుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలోపాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు

# గోదావరి నీటి ప్రభావం పెరిగింది...

**- ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జులై4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గోదావరి ప్రభావం పెరిగిందాని, ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్టను, మంగపేట లోని పొదుమూరు కరకట్టను, వరద తీరాన్నిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సకాలంలో నివాస గ్రామాలను ఖాళీ చేయాల్సిన అవసరం తలెత్తిన పక్షంలో తగిన చర్యలు తీసుకోవడానికి, గోదావరి నదిలో నీటి మట్టాన్ని నిరంతరం పై



అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపీడీఓ, తహసీల్దార్, సిబ్బందికి సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి





రామగుండం జూలై 4, నిజం న్యూస్ జూలై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలి. ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ. గౌస్. సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని,జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ కోరారు.శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ...కేంద్రం లో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తుందని ఆయన విమర్శించారు.కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా,వంద సంవత్సరాల లలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చిందని ఆయన ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా గత కొన్ని సంవత్సరాలుగా కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు,ఆందోళనలు చేయడం వల్ల కొంత ఆలస్యం ఐనప్పటికీ ప్రస్తుతం అమలు చేసి కార్మికుల హక్కుల ను పూర్తిగా హరించే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాల కు అనుగుణంగా కేటాయింపులు చేసిందని,సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని ఆయన ఆరోపించారు. సామాన్య ప్రజల పై భారాలు మోపి కార్పొరేట్ గుత్తా పెట్టుబడి దారీ సంస్థ లకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని ఆయన విమర్శించారు.దేశంలో ఉపాధి,నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి, అసమానతలు, ఆరోగ్య,రక్షణ లాంటి ప్రాథమిక సమస్యల ను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణా రహితంగా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు,భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్ లు జూలై 9 న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని పిలుపునివ్వడం వల్ల సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఇట్టి సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు హరి, రామాంజనేయ,బడికల పోచం,నర్సయ్య,శ్రీనివాస్ తో పాటు కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మేళన కార్యక్రమాన్నికి బయలుదేరిన ఏదుల మండల నాయకులు


**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 04 (నిజం చెపుతాం) శుక్రవారం జులై 4వ తేదీన హైదరాబాద్ "లాల్ బహుదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు" నిర్వహించే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమానికి బయలు దేరిన ఎదుల మండల నాయకులు నూతనంగా దరఖాస్తు చేసుకున్న జిల్లా అధ్యక్షులు, మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,పాలమాకుల దగ్గర మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడమైనది అక్కడ భోజనం చేసుకొని 2గంటల వరకు ఎల్బీ స్టేడియం కు చేరుకోవాలి.కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మి మల్లేష్ ఎదుల గ్రామ అధ్యక్షుడు కాటమోని రమేష్ గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు జె,బాస్కర్ రావు నర్సయ్య చిర్కపల్లి



అధ్యక్షుడు జీ. పరుశ రాములు చెన్నారం గ్రామ అధ్యక్షుడు బందెల శ్రీనివాస్ రెడ్డి బందెల రవీందర్ రెడ్డి ఎదుల రాములు వెంకటయ్య పాల్గొన్నారు.యకులు


# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ ఆదర్శ్ సురభి






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం) నాగవరంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల( పెద్దమందడి) లో కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు గణిత పాఠ్యాంశాలను బోధించారు.గణితంలో మెలకువలను తెలుసుకొని పాఠ్యాంశాలను నేర్చుకోవడం ద్వారా సులువుగా గణిత సమస్యలను సాధించ వచ్చని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి పలు ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా అందజేశారు.డిఆర్డిఓ ఉమాదేవి, మైనారిటీ శాఖ అధికారి అఫ్జాలుద్దీన్, ఆయా గురుకులాల ప్రిన్సిపాల్ లు సరస్వతి, విజయలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గురుకులాల్లో చదివే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి



**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం)శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జి. వెంకటేశ్వర్లు జిల్లాలోని వివిధ ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థలను సందర్శించారు.మొదట వనపర్తి పట్టణంలోని కెడిఆర్ నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. అనంతరం, జగత్పల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలుర నాగవరంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలుర ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, అందుబాటులో ఉన్న వసతులు, భోజన ఏర్పాట్లు, వంటగది, తాగునీటి సదుపాయం, బాత్‌రూములు, టాయిలెట్లను పరిశీలించారు. విద్యార్థుల నిద్ర కోసం పడకలు (కాట్స్) సరిపడుగా ఉన్నాయా లేదా అన్నది ప్రత్యేకంగా పరిశీలించారు అలాగే, ప్రతి పాఠశాలలో మంజూరు చేసిన మొత్తం సిబ్బంది ఎంత, అదేవిధంగా ఇపటివరకు ఎంతమంది విద్యార్థికి చేరారు అనే విషయాలను తనిఖీ చేశారు.విద్యార్థులకు ఏమైనా సమస్యలు వాటిని తన దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థుల అభ్యున్నతికై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# స్వర్గీయ కొణిజేటి రోశయ్య నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం)శుక్రవారం జిల్లా టూరిజం, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో నిర్వహించిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య 93వ జయంతి కార్యక్రమంలో రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల గవర్నర్ గా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి తనవంతు సహకారం అందించారని కొనియాడారు.జిల్లా పౌర సంబంధాల అధికారి పి.



సీతారాం,పి.డి.డిఆర్డీఒ ఉమాదేవి, ఇతర జిల్లా అధికారులు, యూనియన్ బ్యాంక్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది నివాళులు అర్పించినవారిలో ఉన్నారు.

# సభకు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే..






**- వనపర్తి శాసనసభ్యులు తోడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం)కార్యకర్తలే నా బలం,నా బలగం,ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖార్గే సమావేశానికి బయలుదేరిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.తన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో హైదరాబాదులో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు ఆర్టీసీ బస్సు లో బయలుదేరారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే..వనపర్తి మండలానికి కేటాయించిన ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా గడిపారు.సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ తన ప్రయాణాన్ని కొనసాగించారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పరిష్కరించాలి







**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, డి.టి.లు, కంప్యూటర్ ఆపరేటర్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను చాలా బాగా నిర్వహించారని అందుకు రెవెన్యూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు.అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు.చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్ లోనే పరిష్కరించవచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్ కు పంపించాల్సింది ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు.వచ్చిన దరఖాస్తులను ఫార్మెట్ 1, ఫార్మెట్ 2 గా విభజించుకోవాలని, అర్హత ఉన్న అన్ని దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసి తాత్కాలిక ఆమోదం తెలపాలని సూచించారు.అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు సాయంత్రం 5 గంటల లోపు తనకు నివేదిక పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్యలు కటినంగా ఉంటాయని హెచ్చరించారు.రేషన్ కార్డు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.ప్రజాపాలన ద్వారా, మీసేవ ద్వారా కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జులై 14న ప్రభుత్వం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతోందని అందువల్ల తహసిల్దార్ లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి త్వరగా పరిష్కరించాలని, జూలై 10 లోగా అర్హత ఉన్న దరఖాస్తులను ఆమోదించి, మిగిలిన వాటిని తిరస్కరించాలని, పెండింగ్ మాత్రం ఉంచుకోవద్దని సూచించారు.వరదలు వస్తె ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.కృష్ణ నది పరివాహక ప్రాంతంలోని మండలాల తహసీల్దార్లు వరదలు వస్తె ఎదుర్కోడానికి సర్వ సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఇప్పటికీ ఇచ్చిన మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అందరూ స్థానిక హెడ్ క్వార్టర్లో ఉండాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తహశీల్దార్లు, డి.టి లు, కంప్యూటర్ ఆపరేటర్ లు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్బంగా ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

నిజం చెపుతాం న్యూస్ అనపర్తి జులై :4తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం : 6.7.25 న ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా అనపర్తి పశువైద్యశాల యందు ఉచిత యాంటీ ర్యాబిస్ వ్యాధి నిరోధిక టీకాల కార్యక్రమం నిర్వహిస్తారని, పెంపుడు కుక్కల పెంపకందార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ముఖ్యంగా చాలామంది పెంపకం దారులు సరైన అవగాహన లేకుండా పెంపుడు జంతువులు ముఖ్యంగా కుక్కలను ఇళ్లలో పెంచడం జరుగుతుంది.వీటి ద్వారా ఎన్నో రకములైన వ్యాధులు మనుషులకు సంక్రమించడం జరుగుతుంది.ఈ విధంగా పశువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోసిస్ వ్యాధులు అంటారు.దీనిలో ముఖ్యమైనది రేబిస్ వ్యాధి.ఈ వ్యాధి సోకితే వైద్యం ఉండదు,మరణం తప్పు. అందువలన పెంపుడు జంతువులను పెంచేవారు జూనోసిస్ వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరం,దీని కొరకు ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఆరోజున పెంపకం దారులకు జూనోసిస్ వ్యాధులపై అవగాహన కల్పించడం, అదేవిధంగా ప్రభుత్వం వారు పెంపుడు కుక్కలకు ఉచిత రాబిస్ టీకాలు వేయడం జరుగుతుందని, కావున పెంపుడు జంతువుల పెంపకం దారులు 6.7.25 న పెంపుడు



కుక్కలను పశు వైద్యశాలకు తీసుకువచ్చి టీకాలు వేయించుకోమని అనపర్తి పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వై శ్రీనివాసరావు కోరారు.

# నకిలీ వెండిపహాభరణాలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు



**- వెండికి బదులుగా రాగి,సిల్వర్లతో ఆభరణాలు తయారీ**

ఆదోని జులై04(నిజం న్యూస్) పట్టణంలో కొందరు బంగారు వెండి వ్యాపారులు అక్రమ సంపాదన కొరకుహాకిలీహావెండి,బంగారు ఆభరణాలు అంటగట్టి సొమ్ముచేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారుహా కొందరు బంగారు వ్యాపారులుహాప్రజలను నిట్టానిలువునా మోసం చేస్తున్నారనిహాఏ గ్రామానికి చెందిన వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు గత కొద్ది రోజుల క్రితం తన కుమారుడి పెళ్లి చేసాడుహాఈ పెళ్లికి వచ్చిన బంధువులుహావిదివింపుల్లో భాగంగాహాచాలా మంది వెండి కడియాలని బహుకరించినట్లు తెలిపాడు అయితే అందులో ఉన్న కొన్ని వెండి కడియాలనుహా అమ్మడానికి ఎమ్మిగనూరులో ఉన్న ఓ బంగారు వ్యాపారి దగ్గరకు వెళ్తేహాఅందులో ఉన్న సుమారు 6 కడియాలు ( 30 తులాల)హావెండి మొత్తం రాగితో ఆభరణాలు తయారు చేసి పైన మాత్రం వెండి పూత పూసినట్లు అవ్యాపారి తెలపడంతో అవాక్కయ్యారు అయితే ఆవ్యక్తి ఎవరికి చెప్పుకోలేక బందువుల్లో ఎవరు ఎలాంటి కడియాలు బహుకరించారో అడగ లేక వేలరూపాయలు పెట్టి వెండి వస్తువుల్ని కొంటె చివరికి వ్యాపారులు ఇలా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు కొందరు బంగారు వ్యాపారులు అక్రమంగా సంపాదించడానికి ఎలాంటి మోసానికైనా వెనకాడడం లేదని అంటున్నారు అందుకే సామాన్య ప్రజలు బంగారు వెండి నగలు కొనే ముందు ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించి కొనడం ఉత్తమంహాఅంతేకాకుండా కొన్న వస్తువుకు కచ్చితంగా షాపు యజమాని దగ్గర అడిగి బిల్లు తీసుకోవడం వల్ల ఎవరు నకిలీ ఆభరణాలు అమ్మతున్నారో కొంత వరకు కనిపెట్ట వచ్చని అంటున్నారు

# మన్యం వీరునికి ఘన నివాళులు



**- జిల్లాలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు.**

కాకినాడ, జూలై 4(నిజం ప్రతినిధి)స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం నిలుస్తుందుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమం, సీతారామరాజు స్మారక కళా వేదిక ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లితోట జంక్షన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడిపై గిరిజన ప్రజల్లో చైతన్యం రగిలించడంలో విశేష కృషి చేసిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన కొనియాడారు. గిరిజన ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి ఆయన ధైర్య సాహసాలు స్ఫూర్తిగా నిలుస్తాయాని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంలో గిరిజనులపై బ్రిటీషర్లు చేస్తున్న దౌర్జన్యాలపై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారన్నారు. తన పోరాటపటిమతో తెల్లవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీసానా సతీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో ఎన్.నాగమల్లేశ్వర రావు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు 178 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి....

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జులై 4 :- గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ లో గల విగ్రహం వద్ద నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు స్వర్గీయ శ్రీ అల్లూరి సీతారామ రాజు గారి 178 వ జయంతి వేడుకల్లో పాల్గొని సీతారారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కాకినాడ రూరల్ మ్మెల్యే శ్రీ పంతం నానాజీ.



# జోనల్ పోలీస్ డ్యూటీ మీట్లో పథకాలు సాధించిన జిల్లా పోలీసులు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం)జోగులాంబ జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లో వనపర్తి జిల్లాకు బంగారు, 4 రజత 4 కాంస్య 5 మొత్తం 13 పతకాలు సాధించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు రోజులు నిర్వహించిన జోగులాంబ జోన్ - 7 జోనల్ పోలీసు డ్యూటీ మీట్లో వనపర్తి జిల్లా నుండి పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందికి జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్ పథకాల అందజేసి అభినందించారు. వచ్చే నెలలో రాష్ట్రస్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొని మరిన్ని పథకాలు జోగులాంబ జోన్ -7 కు తమతమ జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.వనపర్తి సీఐ,కృష్ణయ్య ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో బంగారు పతకం, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో రజత పతకం సాధించారు. వనపర్తి షీ టీం ఎస్సై,అంజద్ ఫోటోగ్రఫీ విభాగంలో బంగారు పతకము, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్ విభాగంలో రజత పథకం సాధించారు.గోపాల్ పేట్ ఎస్సై, నరేష్ సైంటిఫిక్ ఇన్వెసిగేషన్ విభాగంలో రజిత సాదించారు.చిన్నంబావి ఎస్సై జగన్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ క్రిమినల్ లా స్ విభాగంలో వనపర్తి రూరల్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగంలో బంగారు పతకం. సైంటిఫిక్ ఇన్వెసిగేషన్ విభాగంలో పథకం సాదించారు.వనపర్తి టౌన్ కానిస్టేబుల్ రాజశేఖర్ కు సైంటిఫిక్ ఇన్వెసిగేషన్ విభాగంలో బంగారు పతకం, క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగంలో రజత పథకం సాధించారు.పురేందర్ గౌడ్,రమేష్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, బాంబు డిస్పోజల్ టీం విభాగంలో కాంస్య పథకం సాధించారు.రవీందర్, గంగాధరు ఏ ఆర్ కానిస్టేబుల్స్ యాక్సిస్ కంట్రోల్ విభాగంలో కాంస్య పథకం సాధించారు.శేఖర్ ఏ ఆర్ కానిస్టేబుల్ డాగ్ స్క్వాడ్ విభాగంలో కాంస్య పథకం సాధించారుజోనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పథకాలు సాధించిన పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అభినందించి రాష్ట్రస్థాయిలో వరంగల్లో నిర్వహించే పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పథకాలు సాధించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ అన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో బాగా చదవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 04 (నిజం చెపుతాం) శుక్రవారం జిల్లా కేంద్రంలోని నాగవరం లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలలను, మరికుంట లో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను, అదేవిధంగా సాయి నగర్లోని బాలుర మైనారిటీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల,వల్లబ్ నగర్ లోని మనారిటీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా గురుకులాల్లోని వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను ఆరా తీశారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, అట్టి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు.గురుకులాల్లోని డార్మెటరీలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల వసతి, వారు పడుకోవడానికి కావలసిన పడకలు, మరుగుదొడ్ల సౌకర్యాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు ఇంకా ఎన్ని పడకలు అవసరమని వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు ఫలితాలు ఎలా వస్తున్నాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయోగాత్మక విధానంతో మెరుగైన ఫలితాలు.నాగవరంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తాము చదివిన పాఠశాల, కళాశాలతో పాటు తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న ప్రభుత్వానికి కూడా మంచి పేరు తేవాలని అన్నారు. ప్రయోగాత్మక విధానంతో పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా సులువుగా నేర్చుకోవడమే కాకుండా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు.విద్యార్థులు ఎప్పుడు కూడా తాము ఏ విషయంలోనూ వెనకబడి ఉన్నామని అనుకోవద్దని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులందరూ జనరల్ నాలెడ్జ పెంపొందించుకోవడమే కాకుండా, అన్ని అంశాలలో అప్డేటెడ్ గా ఉండాలన్నారు.బాగా చదువుకొని ఎంచుకున్న రంగాల్లో సమున్నతంగా రాణించి రాబోయే జూనియర్లకు ఆదర్శంగా నిలవాలన్నారు. హాస్టల్లో కొత్త డైట్ ప్లాన్ అమలవుతోందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలకు చెందిన విద్యార్థులు కళాశాలలోనే మిల్క్ వైట్ మష్రూమ్ పండించడాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. ఇటువంటి ప్రయోగాత్మక విధానాలను ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని ప్రోత్సహించారు.

# పారిశుధ్యంపై అందరిలో అవగాహన రావాలి...

**- ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలి:ఎండిఓ కే.ఎన్. రెడ్డి**







నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని పెదపూడి మండల అభివృద్ధి అధికారి కే.ఎన్.రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిశ్రీయుత కొణిదల పవన్ కళ్యాన్ఆలోచనతో పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పనిభూషణ్ కుమార్ ఆదేశంపై ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చుటకు చెత్త నుండి సంపద కేంద్రం ఒక్కటే మార్గమని, ప్రతి గ్రామపంచాయతీ లోను కూడా ప్రజలకు ముఖ్యంగా ఆడవారికి ఈ పారిశుధ్యం పై అవగాహన కల్పించాలని, అందులకు ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంచాయతీ కార్యదర్శులు గ్రామానికి చేరుకుని తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా ఇవ్వవలసిందిగా స్త్రీలకు అవగాహన కల్పిస్తూ ఐఇసి ఆక్టివిటీస్ చేయాలని ఆదేశించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో శుక్రవారం వారి ప్రోగ్రాం లో భాగంగా ఎంపీడీవో కొవ్వూరి నరేందర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి ఉదయం 6 గంటలకు రోజుకి ఒక గ్రామం చొప్పున వెళ్లి అక్కడ పంచాయతీ కార్యదర్శి వారితో కలిసి గ్రామంలో వీధుల వెంబడి తిరుగుతూ క్లాప్ మిత్రలచే, ప్రతి ఇంటి నుండి కూడా తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా తీసుకునే విధంగా అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. ఎంపీడీవో కైకవోలు గ్రామానికి వెళ్లి అక్కడ గ్రామ ప్రజలలో అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో పెద్దాడ గ్రామానికి వెళ్లి ఈ చెత్త నుండి సంపద కేంద్రాలు ఎంత అవసరమో అవగాహన కల్పిస్తూ, ఇప్పటికే మండలంలో 10 గ్రామాలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఇది ఇంకా రోజువారిగా కొనసాగుతుందని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు గ్రామాల్లో ఐఇసి ఆక్టివిటీ చేస్తూ మంచినీటి వనరుల పరిస్థితి పై పరిశీలిస్తున్నామని, పేర్కొన్నారు.అలాగే గ్రామాల్లో ఇతర చిన్న చిన్న సమస్యలు కూడా తెలుసుకోవడానికి ఈ ప్రోగ్రాం అనుకూలంగా ఉందని ఆయన తెలియజేశారు. తదుపరి వీరు పది గంటలకే వారి మండల కార్యాలయానికి చేరుకుని రెగ్యులర్ విధులు కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల పట్ల మండల ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారత దేశం ఆత్మ గౌరవానికి ప్రతిరూపం పింగళి



మచిలీపట్నం,జూలై 4,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కోట్లాదిమంది భారతీయుల ఆత్మగౌరవంగా పింగళి వెంకయ్య నిలిచిపోతారని రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ పేర్కొన్నారు.మచిలీపట్నంలో వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 63 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.స్థానిక చిలకలపూడి లోని పింగళి వెంకయ్య విగ్రహానికి పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ పింగళి కృష్ణా జిల్లా వాసి కావడం మన అదృష్టమని అన్నారు.అంతే కాకుండా బందరులోని ఆంధ్రజాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారని చెప్పారు.దేశ స్వాతంత్ర్యం పోరాటాలు సందర్భంగా ఎన్నో పతాకాలు వినియోగించారని తెలిపారు.కానీ 1921 మార్చిలో విజయవాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కమిటీ సమావేశంలో పింగళి రూపొందించిన జాతీయ పతాకాన్ని మహాత్మా గాంధి అధ్యక్షతన కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించిందని తెలిపారు.అనంతరం గాంధీ సూచనల మేరకు పతాకంలో స్వల్ప మార్పు చేశారని,రాట్నం గుర్తు ప్రవేశ పెట్టారని అన్నారు.పింగళి చరిత్రను నేటితరం విద్యార్థులు తప్పని సరిగా తెలుసుకోవాల్సి వుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది లాంకిశెట్టి బాలాజీ,స్టార్ కళాశాల డైరెక్టర్ శ్రీరామ్,వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సీతారామరాజు జయంతి సభ...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు ) జూలై 4: –
అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకమని డివైఎఫ్ఐ పూర్వ నాయకులు చింతపల్లి రమణ తెలియజేశారు. కాకినాడ రూరల్ స్థానిక ఇంద్రపాలెం గ్రామంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులని చైతన్యపరిచి స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని ఉద్యమం నిర్వహించి పోలీస్ స్టేషన్లను సైతం కొల్లగొట్టి 26 ఏళ్లకే బ్రిటిష్ తుపాకీ గుళ్లకు ఎదురుగా గుండెను నిలిపి ప్రాణాలు అర్పించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజని వక్తలు కొనియాడారు. డివైఎఫ్ఐ కార్యదర్శి సాహిత్ అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మన ఊరు మన బాధ్యత వ్యవస్థాపకులు రాంబాబు, చింతపల్లి భాస్కర్, వి ఎస్ ఆర్ స్టడీ సర్కిల్ కన్వీనర్ కిరణ్ కుమార్, డివైఎఫ్ఐ పూర్వ నాయకులు రవికుమార్ పూలమాలవేసి నివాళు లర్పించారు. డివైఎఫ్ఐ పూర్వ నాయకులు విజయ్ కుమార్



మాట్లాడుతూ దేశంలో యువత మాదకద్రవ్యాలను వీడి అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల బాటలో నడవాలని, అల్లూరి లో ఉన్న క్రమశిక్షణను, పౌరుషాన్ని, ప్రజాసేవ పట్ల అంకిత భావాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె.నెహ్రూ, గ్రామ ప్రజలు జి.రాంబాబు, హనుమంతు, భాస్కర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వారాహి అమ్మవారికి కుంకుమ పూజ





**- మేడీ బోయిన సత్య గౌరీ ఆధ్వర్యంలో**

పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) జులై 4 కొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామంలో ఈరోజు చండీయాగం నిర్వహణ భాగంలో ఈరోజు వారాహి అమ్మవారి కుంకుమ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ మాజీ పార్లమెంట్ సభ్యులు వంగ గీతా.మేడి బోయిన సత్య గౌరీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు గ్రామ పెద్దలు పూజారులు గ్రామస్తులు నడప ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది ఆమె ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ కారే శ్రీనివాస్ గుబ్బల తులసి కుమార్ ఆనాల సుదర్శన్ కాజులూరు నేరేళ్ల రెడ్డి జ్యోతుల బాబులు జ్యోతుల వాణి ఎరకం ప్రసాద్ రెడ్డి అని శెట్టి లోవ రమణక్కపేట మాజీ సర్పంచి మేరిగు ఆనందరావు కాళ్ల గోవిందు రెడ్డి పాల్గొన్నారు

# రోశయ్య జయంతి సభలో చాగంటి అసహనం.. 'ఇది మర్యాద కాదు' అంటూ ఆగ్రహం...

**- కొణిజేటి రోశయ్య జయంతి సభలో ఘటన**
**- ప్రసంగిస్తుండగా ఫోటోల కోసం ఎగబడ్డ జనం**
**- ప్రసంగం ఆపి తీవ్ర అసహనం వ్యక్తం చేసిన చాగంటి**
**- 'ఇది మర్యాద కాదు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు**
**-వెంటనే కిందకు వెళ్లి కూర్చోవాలని సూచన**
**- రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న చాగంటి**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 4 :–ప్రముఖ ప్రవచనకర్త, పండితులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఓ సభలో తీవ్ర అసహనానికి గురయ్యారు. వేదికపై ప్రసంగిస్తున్న సమయంలో కొందరు ఫోటోలు తీయడానికి గుంపుగా చేరడంతో ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుందితెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభలో చాగంటిని సత్కరించారు. అనంతరం ఆయన ప్రసంగించడానికి సిద్ధమవుతుండగా, పలువురు అభిమానులు, నాయకులు వేదికపై ఆయన వెనుక చేరి ఫోటోలు తీయడం ప్రారంభించారు. దీంతో ప్రసంగాన్ని మధ్యలోనే ఆపిన చాగంటి, వారి ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేశారు."ఒక మహానుభావుడి గురించి నివాళి అర్పిస్తూ మాట్లాడేటప్పుడు కనీస మర్యాద పాటించడం ధర్మం. ఇలా వెనకాల నిలబడి ఫోటోలు తీయడం మర్యాద కాదు. మీరందరూ కిందకు వెళ్లి కూర్చోండి" అని ఆయన కాస్త ఘాటుగానే వ్యాఖ్యానించారు. "మాట్లాడటానికి నాకేమీ భయం లేదు, మీరెవరూ నా వెనుక నిలబడాల్సిన పనిలేదు. సభకు ఒక గౌరవం ఉండాలి" అంటూ క్రమశిక్షణ పాటించకపోవడంపై చురకలు అంటించారుఅనంతరం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రోశయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తాను చెన్నైలో ప్రవచనాలు ఇస్తున్నప్పుడు, అప్పటి తమిళనాడు గవర్నర్‌గా ఉన్న రోశయ్య స్వయంగా ఫోన్ చేసి రాజభవన్‌కు ఆహ్వానించారని, తన పట్ల ఎంతో గౌరవం చూపించారని వివరించారు.

# ఘనంగా జేఎన్టీయూ 11వ స్నాత్సకోత్సవ వేడుకలు





కాకినాడ, జూలై 4 (నిజం ప్రతినిధి):కాకినాడ జేఎన్టీయూ 11వ స్నాత్సకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం ఉదయం విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ జి.బిందుమాధవ్, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాబీ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, జేఎన్టీయూ వీసీ డా.సీఎస్ఆర్కే.ప్రసాద్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ట్రైనీ కలెక్టర్ మానీషా, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జేఎన్టీయూ అతిథి గృహానికి చేరుకున్నారు. తదపరి మద్యాహ్నం మూడు గంటలకు యూనివర్సిటీ అలుమినీ హాలులో జెఎన్టీయు–కాకినాడ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు.

# జోహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11 వ వారికోత్సవం ....

**– రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్ అబ్దుల్ నజీర్ "**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 4 :–ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, గౌరవనీయులు శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ కి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీస్. ఈ రోజు కాకినాడ నందలి జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారిని కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్ వద్ద జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీస్., పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతంపలికారు.అనంతరం కాకినాడ జే ఎన్ టి యు కె కు చేరుకున్న గౌరవ రాష్ట్ర గవర్నర్ అతిథి గృహం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వీరితోపాటు కాకినాడ జిల్లా ఎస్పీ ఉన్నారు.



# పదవీ విరమణ ఘనంగా సత్కారం...

**- మండల జిల్లా పెద్దల చేత ఘనంగా సత్కారం**

పిఠాపురం కాంసెన్సీ యు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్)36 ఏళ్ళు గా ఉపాధ్యాయ వృత్తి లో ఎందరినో అత్యున్నత స్థానల్లోకి తీసుకెళ్లి ప్రయోజకులుగా తయారు చేసిన ఘనత కొత్తపల్లి మండలం లో వాకతిప్ప ఉన్నత పాఠశాల లో స్కూలు అసిస్టెంట్ గా గౌరవనీయులు శ్రీమతి జాలిమి గంగోత్రి విద్య పరంగా విద్యార్థులకు చేసిన సేవలు మర్చిపోలేనివి అని కొత్తపల్లి గ్రామ పెద్దలు రావు చిన్నారావు తెలిపారు కొత్తపల్లి మండలం వైసీపీ అధ్యక్షులు అనాల సుదర్శన్ మాట్లాడుతూ వాక తిప్ప కొబ్బరి తోట హైస్కూల్ మంచి ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవడానికి విద్యార్థులను మంచి రీతిలో సత్ప్రవర్తన కలిగించే విధంగా శ్రీమతి గంగోత్రి భాగస్వాములు అవ్వడం ఆనందదాయకమని అన్నారు. పదవీవిరమణ కార్యక్రమం లో పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ వాకతిప్ప ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా ఎంతో మంది చిన్నారులను ట్రిపుల్ ఐటీ, మెడికల్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుకొనే విధంగా గా తన సహోధ్యపాకుల సహాయం తో అహర్నిశలు కృషి చేసారన్నారు. అలాగే పిల్లలపట్ల ఆమె చేపించిన శ్రద్ధ మర్చిపోలేనిదన్నారు. ఈ



పదవీవిరమణ ఎంత ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి గ్రామ పెద్దలకు శ్రీమతి గంగోత్రి ధన్యవాదాలు తెలియజేశారు సన్మానకార్యక్రం లో కొత్తపల్లి మండలమునకు చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి లొల్ల సత్తిపండు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ ఆమెకు నూతన వస్త్రాలు అందచేసిన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దాకే రాజ్ కుమార్ కుక్కల వెంకటరమణ ఆనాల గోవిందరావు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానం చేసిన వారిలో ఉన్నారు.

# చరిత్రలో తిరుగులేని వీరుడు అల్లూరి

మచిలీపట్నం, జూలై 4,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. భారత దేశ చరిత్రలో తిరుగులేని వీరుడు గా అల్లూరి సీతారామరాజు నిలిచిపోతారని వక్తలు పేర్కొన్నారు.మచిలీపట్నంలో నేతాజీ మిత్రమండలి ఆద్వర్యంలో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించ దగ్గ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.తెలుగు జాతి ఉన్నంత వరకు కూడా అల్లూరి చిరస్మరణీయుడు గా నిలిచి పోతాడని అన్నారు.తెల్ల దొరల దురాగతాలను ఎదురించి,భరత జాతి స్వేచ్ఛ కోసం పోరాటం చేయటం ఒక విప్లవంగా సాగిందని గుర్తుచేసారు.ఆనాడు మన్యంలో గిరిజనులు పడుతున్న బాధలు స్వయంగా చూసి చలించి పోయిన అల్లూరి సీతారామరాజు తన పోరాటాన్ని అక్కడ నుంచే ప్రారంభించారని, అనతికాలంలో అల్లూరి పోరాటం చూసి తెల్ల దొరలు భయపడ్డారని అన్నారు.అటువంటి గొప్పవ్యక్తిని ఆంగ్లేయులు దొంగదెబ్బ తీసి ,ఆ విప్లవ



వీరుడిని బలితీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లూరి లాంటి గొప్ప వీరుడిని తెలుగు జాతి ఎన్నటికీ మరువలేనిదని అన్నారు.తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి,జి.ఎస్.ఆర్.మూర్తి,సి.హెచ్. మల్లేశ్వర రావు, సలాది రామకృష్ణ,లింగం మోజెస్,జి.ప్రసాద్, జె.వెంకటా చలం,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు



**- ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జులై4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు శుక్రవారం శ్రీ దొడ్డి కొమరయ్య 79వఔర్ధంతిపురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో శ్రీ దొడ్డి కొమరయ్య వర్ధంతినిహో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానకి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్యహోఅని కొనియాడారు.హాహోహోఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతులహోభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు, యార మల్లయ్య, గోవింద రాజుకుమార్ కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్ ములుగు మండల అధ్యక్షుడు రాసా కుమార్ ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియషణ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మన్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

